


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 10, మార్చి 2026 16 పేజీలు






# నిర్లక్ష్యానికి రెండేళ్లు..!?

- మంత్రి శంకుస్థాపన చేసినా ముందుకు సాగని భవన నిర్మాణం
- మొండి గోడలకే పరిమితమైన డాక్టర్స్ క్వార్టర్స్..!
- రోగుల ప్రాణాలతో కాంట్రాక్టర్, అధికారుల చెలగాటం
- పిచ్చి మొక్కలకు నిలయంగా మారిన భవనం
- వైద్యం అందక అల్లాడుతున్న తాడిచర్ల ప్రజలు
- జిల్లా కలెక్టర్ స్పందించి భవనం పూర్తి చేయాలని వేడుకోలు

2లో

మల్హర్‌రావు, ప్రభాతవార్త : ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం నిధు లు కేఆయించినా, అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్‌ల ఉదాసీనత వల్ల పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. మల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నివాస భవన నిర్మాణం రెండేళ్లు గడిచినా పూర్తికాకపోవడంపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.



2లో

# బట్టుపల్లితో విడదీయరాని అనుబంధం

## ఇక్కడి నుంచే ఉద్యమంలోకి అడుగు పెట్టా

## అమరవీరుల కుటుంబాలను పలకరించిన ఆశన్న

కాజిపేట్ మార్చి09(ప్రభాత వార్త) : బట్టుపల్లి గ్రామంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని ఆశన్న అన్నారు. బట్టుపల్లి గ్రామం నుండి అసువులు బాసినా అమరవీరుల కుటుంబాలను సోమవారం మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు, ఆశన్న అలియాస్ రూపేష్ కలిసి పలకరించారు. శ్రీకాకుళంలో పుట్టిన నక్సల్బరి ఉద్యమం వరంగల్ అర్.ఇ.సి సాక్షిగా అంచెలంచెలుగా ఎదిగిన విషయం తెలిసిందే. అలా విప్లవ భావాల కు ఆకర్షితులై నక్సలైట్ గా మారి,ఆదారిలో వెళ్లి అడవి బాట పట్టిన వారిలో కాజిపేట కేంద్రగా బట్టుపల్లి, తరాలపెల్లి, కడిపికొండ గ్రామాలలో నుండి ఎంతో మంది మావోయిస్టు కార్యకలాపాల్లో పాల్గొని ఎందరో అసువులు బాసారు. 2025 అక్టోబరులో ఛత్తీస్గఢ్ పోలీసుల ఎదుట లొంగిపోయిన తర్వాత ఇలా మొదటి సారి అమరవీరుల కుటుంబాలను కలవడం తో చర్చనీయాంశం గా మారింది. ఆశన్నతో పాటు బట్టుపల్లి వాసి రాష్ట్ర కమిటీ సభ్యుడు కందమట్ల. యాదగిరి, అతని టీం సభ్యులు బట్టుపల్లి కి చేరుకొని విలువైన సమయాన్ని కేటాయించి పలు విషయాలను తెలిపారు. ఇక్కడి నుంచే తాను ఉద్యమంలోకి అడుగు పెట్టానని గుర్తు చేశారు.

# పెల్లుబికిన మత విద్వేషం

## మత జెండాతో ఉద్రిక్తత వాతావరణం

## ఇరు వర్గాల మధ్య ఘర్షణ

## అదుపులోకి తీసుకున్న పోలీసులు



2లో

ఇండియా గెలుపుతో రోడ్డెక్కిన జనం

వరంగల్ సిటి ప్రభాతవార్త : టి20వరల్డ్‌కప్‌లో టీమ్ ఇండియా న్యూజిలాండ్‌పై గెలుపొందడంతో వరంగల్ నగరంలో క్రికెట్ అభిమానులు మాత్రం పెల్లుబికిన మత విద్వేషాన్ని వెల్లకక్కారు. టీమ్ ఇండియా ఆదివారం టి 20వరల్డ్ కప్‌లో గెలుపొందడంతో అర్థ రాత్రి పోచమ్మ మైదాన్ సెంటర్‌లో రోడ్డు పైకి జనం అధిక సంఖ్యలో చేరుకున్నారు. ఇండియా గెలుపు నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. గెలుపు నినాదాలు కాస్తా జెండాల వివాదాలకు దారి తీసింది.

# పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

## భూపాలపల్లిలో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'...

## శ్రమదానం చేసిన కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర



2లో

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రజలకు సూచిం చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 19, 20 వార్డుల్లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసన సభ్యులు గండ్ర సత్యనారా యణ రావు, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



### పరిసరాల పరిశుభ్రతతోనే

# సంపూర్ణ ఆరోగ్యం..

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-భూపాలపల్లిలో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక'...

-శ్రమదానం చేసిన కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రజలకు సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 19, 20 వార్డుల్లో నిర్వహించిన పరిశుభ్రత కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుపారిశుధ్య కార్మికులతోకలిసి చెత్త తొలగింపు కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు క్రమం తప్పకుండా ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన సూచించారు. శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీ శుభ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. భూపాలపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా మరియు అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులను జాప్యం చేయకుండా పరిష్కరించాలి..

-జిల్లా అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్

-జిల్లా ప్రజావాణిలో 45 దరఖాస్తుల స్వీకరణ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : ప్రజావాణిలో సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 45 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అట్టి దరఖాస్తులను అధికారులు జాప్యం చేయకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు బాధ్యతాయుతంగా దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెల్లుబికిన మత విద్వేషం

ఇండియా గెలుపుతో రోడ్డెక్కిన జనం

మత జెండాతో ఉద్రిక్తత వాతావరణం

ఇరు వర్గాల మధ్య ఘర్షణ

అదుపులోకి తీసుకున్న పోలీసులు

వరంగల్ సిటీ ప్రభాతవార్త టి 20 వరల్డ్ కప్ లో టీమ్ ఇండియా న్యూజిలాండ్ పై గెలుపొందడం తో వరంగల్ నగరం లో క్రికెట్ అభిమానులు మాత్రం పెల్లుబికిన మత విద్వేషాన్ని వెల్లకక్కారు. టీమ్ ఇండియా ఆదివారం టి 20 వరల్డ్ కప్‌లో గెలుపొందడంతో అర్ధ రాత్రి పోచమ్మ మైదాన్ సెంటర్‌లో రోడ్డు పైకి జనం అధిక సంఖ్యలో చేరుకున్నారు. ఇండియా గెలుపు నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. గెలుపు నినాదాలు కాస్తా జెండాల వివాదాలకు దారి తీసింది. ఇరు వర్గాల మధ్య మత విద్వేషాల కు ఆజ్యం పోశాయి. అంతటితో ఆగకుండా ఇరు వర్గాలు మత నినాదాలు చేయడం తో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఓ మతానికి చెందిన వ్యక్తులు రాణి రుద్రమ దేవి విగ్రహం వద్ద వారి జెండా పెట్టారు. దాని తో ఇంకో మత వర్గానికి చెందిన వ్యక్తి ఆ జెండా తీసి వేయడం తో ఇరు మత వర్గాల మధ్య తోపులాట జరిగింది. పోచమ్మ మైదాన్ సెంటర్ కు చేరుకున్న పోలీసులు. ఇరు వర్గాల మత ఘర్షణ వాతావరణాన్ని లాఠీఛార్జ్ తో అదుపులోకి తీసుకున్నారు.



## బట్టుపల్లితో విడదీయరాని అనుబంధం

ఇక్కడి నుంచే ఉద్యమంలోకి అడుగు పెట్టా

అమరవీరుల కుటుంబాలను పలకరించిన ఆశన్న

**కాజీపేట్ మార్చి09(ప్రభాత వార్త) :** బట్టుపల్లి గ్రామంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని ఆశన్న అన్నారు. బట్టుపల్లి గ్రామం నుండి అసువులు బాసినా అమరవీరుల కుటుంబాలను సోమవారం మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు, ఆశన్న అలియాస్ రూపేష్ కలిసి పలకరించారు. శ్రీకాకుళంలో పుట్టిన నక్సల్బరి ఉద్యమం వరంగల్ ఆర్.ఇ.సి సాక్షిగా అంచెలంచెలుగా ఎదిగిన విషయం తెలిసిందే. అలా విప్లవ భావాల కు ఆకర్షితులై నక్సలైట్ గా మారి, ఆదారిలో వెళ్లి అడవి బాట పట్టిన వారిలో కాజీపేట కేంద్రంగా బట్టుపల్లి, తరాలపెల్లి, కడిపికొండ గ్రామాలలో నుండి ఎంతో మంది మావోయిస్టు కార్యకలాపాల్లో పాల్గొని ఎందరో అసువులు బాసారు. 2025 అక్టోబరులో ఛత్తీస్గఢ్ పోలీసుల ఎదుట లొంగిపోయిన తర్వాత ఇలా మొదటి సారి అమరవీరుల కుటుంబాలను కలవడం తో చర్చనీయాంశం గా మారింది. ఆశన్నతో పాటు బట్టుపల్లి వాసి రాష్ట్ర కమిటీ సభ్యుడు కందమల్ల. యాదగిరి, అతని టీం సభ్యులు బట్టుపల్లి కి చేరుకొని విలువైన సమయాన్ని కేటాయించి పలు విషయాలను తెలిపారు. ఇక్కడి నుంచే తాను ఉద్యమంలోకి అడుగు పెట్టానని గుర్తు చేశారు. తన ప్రయాణానికి ఇక్కడి గ్రామ వాసులే అండగా ఉన్నారని అన్నారు. ఇక్కడి నుంచి ప్రయాణం మొదలు పెట్టి దండకారణ్యం వరకు తనకున్న పరిధిలో ప్రజల కోసం, ఆదివాసీల కోసం పని చేసినట్టు చెప్పారు. అప్పుడున్న సమస్యలు ఇప్పుడు లేకున్నా కొత్త సమస్యలు ఉన్నాయన్నారు. వాటిని పరిష్కరించేందుకు తమవంతు ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఆశన్న వెంట పవనానందరెడ్డి అలియాస్ శ్యామ్ దాదా, యాదగిరి అలియాస్ రాజ్జున్, పద్మ, వనిత, వెంకటేశ్, చంప, సంతోష్, అర్జున్, వికాస్, తదితరులు ఉన్నారు. బట్టుపల్లి గ్రామంలో ఆశన్న టీం పర్యటించడం, అమరుల కుటుంబాలను కలవడం, మాజీలు, వారి కుటుంబాలతో మాట్లాడటాన్ని పోలీసు నిఘా వర్గాలు ఎప్పటికప్పుడూ గమనించాయి. తాము ఎక్కడికి పారిపోమని, విదేశా లకు వెళ్లడం లేదని, ఇక్కడే ఉంటామని, ప్రజల మధ్యనే కలిసి పనిచేస్తామని ఆశన్న అన్నారు. కొందరు కావాలనే తమపై ఆరోప ణలు చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డ ఉద్యమాలకు ఊపిరిని చ్చిందన్నారు. ప్రస్తుతం తాము ఓ మార్పు క్రమంలో ఉన్నామని, ప్రతికూలత నుంచి కొత్తదారి వెతుకులాటలో ఉన్నామని తెలిపారు. యువకులు ప్రేరణగా నిలవడంతో పాటు ధైర్యంగా పని చేస్తున్నారని చెప్పారు. అన్నింటినీ పరిగణలోకి తీసుకొని పని చేస్తామని ఆశన్న స్పష్టం చేశారు.





# నిర్లక్ష్యానికి రెండేళ్లు...!?

-మంత్రి శంకుస్థాపన చేసినా ముందుకు సాగని భవన నిర్మాణం..

-మొండి గోడలకే పరిమితమైన డాక్టర్స్ క్వార్టర్స్..!

-రోగుల ప్రాణాలతో కాంట్రాక్టర్, అధికారుల చెలగాటం...

-పిచ్చి మొక్కలకు నిలయంగా మారిన భవనం

-వైద్యం అందక అల్లాడుతున్న తాడిచర్ల ప్రజలు..

-జిల్లా కలెక్టర్ స్పందించి భవనం పూర్తి చేయాలని వేడుకోలు...

మల్హర్‌రావు, మార్చి 9, ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం నిధులు కేటాయించినా, అధికారుల నిర్లక్ష్యం, కాంట్రాక్టర్ల ఉదాసీనత వల్ల పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. మల్హర్‌రావు మండలకేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నివాస భవన నిర్మాణం రెండేళ్లు గడిచినా పూర్తికాకపోవడంపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**- మంత్రి చొరవ ఉన్నా.. మారని పరిస్థితి...!**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మొదటిసారి తాడిచర్ల పర్యటనకు వచ్చారు. ఆ సందర్భంలో, పేద ప్రజలకు వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో 13 మార్చి 2024న రూ.19.50 లక్షల డిఎంఎఫ్‌టి నిధులతో డాక్టర్ రెసిడెన్షియల్ క్వార్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కాగా రానున్న శుక్రవారంకి ఈ కార్యక్రమం జరిగి సరిగ్గా రెండేళ్లు పూర్తవుతోంది.

**- పిచ్చి మొక్కలకు నిలయంగా మొండిగోడలు...**

మంత్రి స్వయంగా నిధులు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టినప్పటికీ, నేటికీ ఆ భవనం అసంపూర్తిగానే దర్శనమిస్తోంది. ప్రస్తుతం ఆ నిర్మాణం కేవలం మొండిగోడలకే పరిమితమై, చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి పాడైపోతోంది. శంకుస్థాపన చేసిన ఉత్సాహం పనులు పూర్తి చేయడంలో అధికారులు చూపకపోవడం గమనార్హం.

**- ప్రజల ఇబ్బందులు...**

తాడిచర్ల గ్రామం జిల్లా కేంద్రానికి దాదాపు 50 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది, అర్ధరాత్రి వేళ ఏదైనా అత్యవసర పరిస్థితి వస్తే వైద్యులు అందుబాటులో లేక చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైద్యులకు ఇక్కడే నివాస వసతి ఉంటే మెరుగైన సేవలు అందుతాయని ఆశించిన ప్రజలకు, ఈ జాప్యం తీవ్ర నిరాశను మిగిల్చింది.

**- జిల్లా కలెక్టర్ స్పందించాలి...**

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిలిచి పోయిన భవన నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేసి, వైద్యులు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# పెట్టుబడి కోసం రైతులు ఎదురు చూపులు



**-మాటలకే పరిమితమైన సీఎం రేవంత్**

**-వెంటనే విడుదల చెయ్యాలి గటిక అజయ్ కుమార్ డిమాండ్**

నెక్కొండ, మార్చి 9, ప్రభాతవార్త

పెట్టుబడి సహాయం కోసం వేల కళ్లతో ప్రభుత్వాన్ని ఆశగా ఎదురు చూస్తున్న రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతుల సమస్యలపై ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. అరుగాలం కష్టపడే రైతన్నకు వ్యవసాయం ద్వారా మిగిలేది దాదాపు ఏమీ ఉండదని, తదుపరి పంట కోసం పెట్టుబడి కోసం అప్పుల కోసం ఇతరుల వద్ద చేతులు చాపాల్సిన పరిస్థితి గతంలో ఉండేదని ఆయన అన్నారు. అలాంటి పరిస్థితిని మార్చాలని భావించిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రైతు పక్షపాతి ఆలోచనతో సంవత్సరానికి రెండు పంటలకు గాను ఎకరానికి రూ.10,000 చొప్పున రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ చేసిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తుచేశారు. కానీ గత ఎన్నికల ముందు రైతు భరోసా పేరుతో ఎకరానికి రూ.12,000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పుడు రైతులను మోసం చేసిందని అజయ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా నిధులను పూర్తిగా విడుదల చేయకుండా, అసంపూర్తిగా మాత్రమే జమ చేసి రైతులను పెట్టుబడి కోసం ప్రభుత్వ ద్వారాల దగ్గర వేచిచూసే పరిస్థితికి నెట్టివేసిందని అన్నారు. రైతులను మరిచిపోయిన ఏ ప్రభుత్వం కూడా చరిత్రలో నిలవలేదని ఆయన హెచ్చరించారు. రైతు కంటిలో కన్నీరు కార్చే ప్రభుత్వాలకు ప్రజలు భవిష్యత్తులో తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా మాజీ సీఎం కెసిఆర్‌ను విమర్శించడం ద్వారా రాజకీయంగా ఎదగాలని చూస్తున్నారని ఆరోపించారు. గత రెండు సంవత్సరాలుగా విమర్శలు తప్ప అభివృద్ధి కనిపించడం లేదని పేర్కొన్న ఆయన, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లుతెరిచి రైతుల బాధలను అర్థం చేసుకుని రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని గటిక అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# ఎంఈఓగా బాధ్యతలు స్వీకరణ



చెన్నారావుపేట, మార్చి 9, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలంలోని ఎం.ఆర్.సి. కార్యాలయంలో ఇన్చార్జి మండల విద్యాశాఖ అధికారిణిగా మానుపాటి పాపమ్మ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఏంఈవోగా పనిచేసిన సరళ దీంతో జిల్లా విద్యాశాఖ చెన్నారావుపేట హై స్కూల్ హెచ్ఎం పాపమ్మకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆమె విధుల్లో చేరి బాధ్యత చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల సంక్షేమం కోసం అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. రాబోయే అకడమిక్ ఇయర్ జూన్ నెలలో విద్యార్థులను పాఠశాలలో అధిక సంఖ్యలో పెంచడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు అనంతరం ఆయా సంఘాల బాధ్యులు ఉపాధ్యాయులు ఎంఈఓ ను కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎం.ఈ ఓ. రత్నమాల, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఈదునూరి రవీందర్ రెడ్డి, అంగోతు భద్రయ్య, పూజారి సురేందర్ గౌడ్, వత్తి నర్సింహారెడ్డి, పిన్నింటి బాలాజీరావు, టి.వి. సత్యనారాయణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపెల్లి ప్రభాకర రావు, వేంకటేశ్వర రావు ,తేజావత్ జయ, ఉపాధ్యాయులు పోలే పల్లి రవి, వేముల కిషోర్, ఉమాశంకర్, బానోతు వెంకన్న, వరుపాటి సుధాకర్ రెడ్డి, జయప్రకాష్, ఉమాదేవి, జ్యోతి, ఇందిర, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే లక్ష్యం

నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త

పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీ రామానంద్ అన్నారు. మున్సిపల్ పర్యటనలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని 13,14,15వ వార్డు కౌన్సిలర్లు ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, భూక్య మాత్య నాయకులతో కలిసి పర్యటించారు. అనంతరం మాట్లాడుతూ వార్డులో పర్యటిస్తున్నప్పుడు వార్డు ప్రజలతో మాట్లాడుతూ సమస్యలపై అధ్యయనం చేయడం జరుగుతుందన్నారు. వార్డులో పర్యటిస్తున్నప్పుడు స్థానిక కౌన్సిలర్ ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, మాత్య నాయక్ మా దృష్టికి



తీసుకువచ్చిన ప్రతి సమస్య ఎమ్మెల్యే సహకారంతో తీరుస్తామన్నారు. వార్డుతోపాటు మున్సిపల్ పరిధిలోని నెలకొన్న తాగునీటి సమస్య, రోడ్లు, డ్రైనేజీలు ఇతర సమస్యలను దశలవారీగా పూర్తి చేస్తామన్నారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ ఎస్సై శ్యామ్, వాటర్ సప్లై ఇంచార్జ్ కాట శ్రీను, వార్డు ఆఫీసర్ అశోక్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, మాజీ సొసైటీ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, మాజీ సర్పంచ్ మిడిమాలపు మధు, మాజీ సొసైటీ డైరెక్టర్ బైరి జనార్దన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తాళ్ల పెల్లి దేవేందర్, మిడిమాలపు దామోదర్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, మేడి రంజిత్, కీసరి భరత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

చెన్నారావుపేట, మార్చి 9, ప్రభాతవార్త



చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో మృతురాలి కుటుంబానికి దాతలు బియ్యం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన దొంతరబోయిన పూలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సొసైటీ మాజీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ మండల్ నాయకుడు తొగరు చెన్నారెడ్డి ఆమె మృతి పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం చెన్నారెడ్డి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ నూనె స్వామి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ వంగపండ్ల రాజు, మండ శంకర్, అంబాల శ్రీను, అరె శేఖర్, వల్లజి మహేందర్, పిల్లల వీరన్న, నల్లకుంట్ల శీను, తదితరులు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రిలో త్వరలో ఎంఆర్ఐ సేవలు..!:కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జిల్లాలోని ప్రభుత్వ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో త్వరలో ఏర్పాటు చేయనున్న ఎమ్మారై యంత్రం కోసం అవసరమైన గదులు, మౌలిక వసతులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం పరిశీలించారు. ఎమ్మారై యంత్రం ఏర్పాటు చేయనున్న గదుల విస్తీర్ణం, భద్రతా ప్రమాణాలు, విద్యుత్ సరఫరా, ప్రత్యేక రక్షణ గోడలు తదితర అంశాలపై అధికారులతో చర్చించి అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావడం ప్రభుత్వ లక్ష్యమని, ఎమ్మారై యంత్రం ఏర్పాటు ద్వారా రోగులకు మెరుగైన నిర్ధారణ సేవలు అందుతాయని కలెక్టర్ తెలిపారు. అలాగే పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసి ఎమ్మారై సేవలను త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వైద్య అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు

# నేరాలు-దారుణాలు

## ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం

**-చిన్న పిల్లలకు టీకాలు వేయించాలి**

**-పుట్టిన పసిపాపకు ముర్రిపాలు పట్టించాలి**



దుగ్గొండి, మార్చి 9, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందేవిధంగా చూస్తామని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు బిపి, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు అయితే ఉచిత వైద్యం, రావాణా సౌకర్యం, మందులు ప్రభుత్వం అందిస్తుందన్నారు. దూరప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుప్రతిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవిలో బయటకు వెళ్లే ముందు తలకు తలపాగా చుట్టుకుని వెళ్లాలన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలు అందేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, సిహెచ్ఓ సలోమి, హెచ్వి సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మీ, ఏఎన్ఎంలు రజిత, సునీత, కత్తి సరస్వతి, ఆశాకార్యకర్తలు సునీత, ఉల్లెరావు జయశ్రీ, నిర్మల, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలి



నెక్కొండ, మార్చి 9, ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని అడిషనల్ డీఆర్డిఓ రేణుకా దేవి అన్నారు. సోమవారం భారతీ మండల సమావేశం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండల సమాఖ్య అధ్యక్షురాలు రజిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రోత్సాహకాలను మరియు పథకాలు సమర్థవంతంగా వినియోగించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించుకున్నారు. ప్రతిభ కనబరిచిన వివోఏలు, గ్రామ సంఘాలకు, మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య కోశాధికారి స్వప్న, ఏపిఎంలు కిరణ్ కుమార్, రాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్య, మండల సమాఖ్య పాలకవర్గం, సీసీలు, సిబ్బంది, గ్రామ సంఘ అధ్యక్షులు, వివోఏలు పాల్గొన్నారు.

## మృతిరాలి కుటుంబాన్ని పరామర్శ

దుగ్గొండి, మార్చి 9, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన బండారి లక్ష్మీ గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం మృతురాలి కుటుంబాన్ని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దండు నర్సయ్య ప్రార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి పెద్ద దిక్కు మృతి చెందడంతో కన్నీరుమున్నీరుగా విలపించారు. భర్త కొమురయ్యను ఓదార్చారు. ఈ పరామర్శలో దండు రవి, రమేష్, రాజేందర్, సంపత్, కమ్మరికుంట్ల రాంబాబు, ఎద రాజు, దండు రాములు, బాలయ్య, శంకర్, రాజు, నవీన్, రమేష్, అనిల్, సాంబయ్య, రాజేందర్, శంకర్, రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.




# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-టిఎస్ఎస్‌యుఎస్ రాష్ట్ర సభ్యులు గద్దల సుదర్శన్**

**-మూడు దశల పోరాటంలో మొదటి దశ పాఠశాల స్థాయి నిరసనలు**

కాటారం, మార్చి 9, ప్రభాతవార్త

తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం(టిఎస్ఎస్‌యుఎస్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాటంలో మొదటి దశగా సోమవారం పాఠశాలల స్థాయిలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో కాటారం మండలకేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శనలు జరిపారు. ఈకార్యక్రమంలో భాగంగా టిఎస్ఎస్‌యుఎస్ రాష్ట్ర సభ్యుడు గద్దల సుదర్శన్, ఐఈఆర్‌పి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణలు మాట్లాడుతూ..ఉద్యోగులకు చెల్లించాల్సిన 29రోజుల సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లించాలని, మినిమం టైమ్ స్కేల్‌తో సంబంధిత పోస్టులకు వేతనాలు కట్టబెట్టాలని, ఇతర అంతరాయాలను తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని హైదరాబద్‌లోని విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు. అలాగే, 16వ తేదీన జిల్లా, డివిజన్ స్థాయి నిరసన ప్రదర్శనలు, 20వ తేదీన 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమాన్ని వజియవంతం చేయాలని, అన్ని స్థాయి ఉద్యోగులను సుదర్శన్ కోరారు.



పోరాటాలు తీవ్రతరం చేస్తామని, డిమాండ్లు ఆమోదపడకపోతే మరింత కఠిన చర్యలకు పోర్చుకుంటామని తేల్చి చెప్పారు. ఈ నిరసనలో సీసీఓ సిరిసిల్ల వరప్రసాద్, ఐఈఆర్‌పి ఓ.సతీష్, మెసెంజర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పున్నం సురేష్, సిఆర్‌పి రవిశంకర్‌లతో పాటు సమగ్ర శిక్ష ఉద్యోగులు, నాయకులు విరివిగా పాల్గొన్నారు.

## గ్రామాలల్లో పారిశుద్ధ్యంపై రాజీ పడొద్దు

**-జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మీ**

**-పనులు పరిశీలన..అధికారులకు దిశానిర్దేశం...**

కాటారం, మార్చి 9, ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా సోమవారం కాటారం గ్రామ పంచాయతీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా అదనపు కలెక్టర్ ఎల్.విజయలక్ష్మీ, డివిజనల్ పంచాయతీ అధికారి ఎం.మల్లిఖార్జున్ రెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా గ్రామశావారులోని పల్లె ప్రకృతి వనంలో జరుగుతున్న క్లీనింగ్ పనులను వారు పర్యవేక్షించారు. ఈసందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ..గ్రామాల్లో పరాఇశుద్ధ్య నిర్వహణ అత్యంత ముఖ్యం అని, ప్రతిరోజూ జరగాల్సిన పారిశుద్ధ్య పనులు అన్ని గ్రామ పంచాయతీలలో పకడ్బందీగా, సక్రమంగా జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెత్త సేకరణ, డ్రైనేజీల శుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అనంతరం వారు వైకుంఠధామాన్ని సందర్శించి, అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, ఉప సర్పంచ్ కొండగోర్ల బాణయ్య, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షఫీర్ ఖాన్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ అబ్దుల్ అజీజ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం

**-సింగారం సర్పంచ్ బెల్లంకొండ సమ్మయ్య**

**-గ్రామ అభివృద్ధి పనులపై గ్రామసభలో చర్చ**

మహముత్తారం, మార్చి 9, ప్రభాతవార్త

మండలంలోని సింగారంలో గ్రామ సభను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన ఈ సభకు సర్పంచ్ బెల్లంకొండ సమ్మయ్య అధ్యక్షతన వహించారు. ఈసందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి, రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి గ్రామస్థులతో సుదీర్ఘంగా చర్చించారు. గ్రామంలోని పెండింగ్ పనులను పూర్తి చేయడంతో పాటు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని సర్పంచ్ సమ్మయ్య తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి తనవంతు కృసి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. గ్రామస్థులు తమ విన్నపాలను సభ దృష్టికి తీసుకు వచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా, గ్రామ స్థాయిలో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ సభ దోహదపడుతుందని సర్పంచ్ వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కుమార్, వార్డు సభ్యులు రాజసమ్మయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి మండలంలో ఉచిత 'గాలికుంటు' టీకాలు

కాటారం, మార్చి 9, ప్రభాతవార్త

కాటారం మండలంలోని పాడి రైతులు, పశుపోషకుల ప్రయోజనార్థం పశుసంవర్ధక శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. నేటి నుండి మండలంలోని అన్ని గ్రామాల్లో ఆవు జాతి మరియు గేదె జాతి పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు పశువైద్యాధికారి వెల్లడించారు. ఈ టీకా కార్యక్రమం నేటి నుండి ప్రారంభమై ఏప్రిల్ 25 వరకు సుమారు నెలన్నర రోజుల పాటు నిరంతరాయంగా సాగనుంది. కాటారం పశువైద్యాధికారి డాక్టర్ జి.రమేష్, డాక్టర్ ధీరఘ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పశువైద్య బృందాలు గ్రామాల వారీగా పర్యటించి పశువులకు టీకాలు వేయనున్నారు. యీ వ్యాక్సిన్ డ్రైవ్‌లో భాగంగా నేడు మంగళవారం గుండ్రాత్‌పల్లి గ్రామంలో టీకాలు వేయడం జరుగుతుందని, గ్రామ పశుపోషకులు తమ పశువులను సిద్ధం చేసుకోవాలని అధికారులు సూచించారు. గాలికుంటు వ్యాధి సోకితే పశువులు తీవ్ర అస్వస్థకు గురై, పాల దిగుబడి తగ్గడమే కాకుండా ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉందని డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. 'పశువైద్య సిబ్బంది మీ గ్రామానికి వచ్చినప్పుడు రైతులు తమ వంతు బాధ్యతగా సహకరించి, ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకా వేయించాలి' అని కోరారు. ఉచితంగా అందిస్తున్న ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## చిదినేపల్లిలో నర్సరీ ప్రారంభం..

**-ప్రతి ఇంటికీ పూల, పండ్ల మొక్కల పంపిణీ**

కాటారం, మార్చి 9, ప్రభాతవార్త

గ్రామాలను పచ్చదనంతో నింపడమే లక్ష్యంగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన నర్సరీని సోమవారం చిదినేపల్లి గ్రామ పంచాయతీలో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఇంటినీ పచ్చని మొక్కలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో ఈ నర్సరీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలోని ప్రతి ఇంటికీ పూల మొక్కలు మరియు పండ్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. గ్రామస్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొర్రల రాజయ్య, వార్డు మెంబర్ సోదరి రజిత, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ బందెల స్వామి, గ్రామస్థులు పొట్ట బాపుతో పాటు కూలీలు, తదితరులు పాల్గొన్నారు.



## వార్డు సభ్యులకు రెండో విడత శిక్షణ

**-వంద శాతం హాజరుకావాలని అధికారుల ఆదేశం**

కాటారం, మార్చి 9, ప్రభాతవార్త

మండలంలోని గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల పనితీరు మెరుగుపరచడానికి మరియు పంచాయతీ రాజ్ వ్యవస్థపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత శిక్షణ కార్యక్రమం నేడి నుండి ప్రారంభం కానున్నట్లు కాటారం ఎంపీడీఓ అడ్డూరి బాబు తెలిపారు. నేటి నుండి 14 వరకు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కాటారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..నిర్దేశించిన గ్రామ పంచాయతీల వార్డు సభ్యులందరూ ఈ శిక్షణకు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర, విధులు, నిధుల వినియోగం మరియు ప్రభుత్వ పథకాలపై ఈ శిక్షణలో నిపుణలు అవగాహన కల్పిస్తారని తెలిపారు. సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని వార్డు సభ్యులకు వెంటనే సమాచారం అందించి శిక్షణా శిభిరానికి 100% హాజరయ్యేలా చొరవ తీసుకోవాలని ఆదేశించారు. శిక్షణకు హాజరైన సభ్యుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని స్పష్టం చేశారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**-మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు**

మహదేవపూర్, మార్చి 9, ప్రభాతవార్త



ప్రస్తుత సమాజంలో సాంకేతికత పెరిగేకొద్దీ సైబర్ నేరాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయని, విద్యార్థులు సోషల్ మీడియా వినియోగంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని మహదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు సూచించారు. మహదేవపూర్ డిగ్రీ కళశాలలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు 'సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు' నిర్వహించారు. కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ సాయి శశాంక్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..యువత ఎక్కువగా సోషల్ మీడియాకు ఆకర్షితులవుతున్నారని, దీనిని అదునుగా చేసుకొని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా సైబర్ స్టాకింగ్(వెంబడించడం) పేరుతో జరుగుతున్న మోసాల గురించి వివరించారు. వ్యక్తిగత సమాచారాన్ని, ఫోటోలను సోషల్ మీడియాలో అపరిచితులతో పంచుకోవద్దని ఆయన హెచ్చరించారు. ఎస్ఐ సాయి శశాంక్ మాట్లాడుతూ..ఎవరైనా సైబర్ నేరాల భారిన పడితే భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని కోరారు. బాధితులు వెంటనే 1930 అనే సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేయాలని లేదా సమీప పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. నకిలీ అకౌంట్లతో వేధింపులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని సైబర్ నేరాల పట్ల తమకున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు





**- ఉగాదికి ముందే ఇందిరమ్మ ఇండ్లు పూర్తిచేయాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

బచ్చన్నపేట, మార్చి 9 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్ పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, బోధన విధానాలను పరిశీలించారు. పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం విషయంలో పరిశుభ్రత పాటించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకొని ఉగాది పండుగకు గృహప్రవేశం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలోని రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించే పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. చెత్తను సమయానికి సేకరించి డంపింగ్ యార్డులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, గుడ్లు, పాలు వంటి పోషకాహార పంపిణీ విధానాన్ని పరిశీలించారు. అనంతరం బచ్చన్నపేట మండలంలో ప్రజల ఇళ్లకు వెళ్లి ఆకస్మికంగా సందర్శించి వారితో మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను రోడ్లపై వేయకుండా నిర్ణయించిన చెత్త సేకరణ కేంద్రాలకు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే నీటి తొట్టెలపై తప్పనిసరిగా మూతలు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ వసంత, హౌసింగ్ పీడీ మాతృనాయక్, డీఎల్పీఓ వెంకట్‌రెడ్డి, ఎంపిడిఓ మమత, సూపరింటెండెంట్ శ్రీనాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

**- డీఐఈఓ కె.జితేందర్‌రెడ్డి**

జనగామ టౌన్, మార్చి 9 ప్రభాతవార్త :

జనగామ జిల్లావ్యాప్తంగా తొమ్మిదవరోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 16పరీక్షా కేంద్రాలలో తొమ్మిదవరోజు మొదటి సంవత్సరం జనరల్ 3526మంది విద్యార్థులకు గాను 54మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 3472 (98.46శాతం) విద్యార్థులు హాజరయ్యారన్నారు. అదేవిధంగా ఒకేషనల్ గ్రూపుకు సంబంధించి మొత్తం 1085మంది విద్యార్థుల హాజరుకు గాను 95మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 990 (91.24శాతం)మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. జనరల్, ఒకేషనల్ మొత్తం విద్యార్థులు 4611మంది విద్యార్థులకు గాను 149మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, మొత్తం 4462 (96.76శాతం)మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని డీఐఈవో తెలిపారు. జనగామలోని పలు పరీక్షా కేంద్రాలతోపాటు నర్మెటలోని పరీక్షా కేంద్రాలను డీఐఈఓ కె.జితేందర్ సందర్శించి పరిశీలించగా, డెక్ సభ్యులు కె.సునంద జనగామలోని పరీక్షా కేంద్రాలను, వి.శేఖర్ దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ జిల్లా వ్యాప్తంగా పలు సెంటర్లు సందర్శించారన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని డీఐఈవో తెలిపారు.

# ప్రజాస్వామ్య పండుగలా ప్రజాపాలన..

**-ఎమ్మెల్యే గండ్ర, కలెక్టర్ రాహుల్ శర్మ**

**-భూపాలపల్లిలో ఉత్సాహంగా 5కే రన్...**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో






ప్రజాపాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా సోమవారం భూపాలపల్లిలో 5కే రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్ నుండి పోచమ్మ గుడి వరకు ఈ 5కే రన్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి కార్యాచర 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు 10 శాఖల ద్వారా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే 14-15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా తీసుకోవాలని సూచించారు. ఈ టీకా ద్వారా భవిష్యత్తులో క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులను నివారించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..ప్రజా పాలన ప్రగతి 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాలను జిల్లాలో ఉద్యమంలా నిర్వహిస్తూ విజయవంతం చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశుధ్యం, పచ్చదనం మరియు పరిశుభ్రతకు సంబంధించిన కార్యక్రమాలను పెద్ద ఎత్తున అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల అమలుపై ప్రతిరోజూ నివేదికలను సేకరిస్తున్నామని, ప్రతి శాఖ సమన్వయంతో పని చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజాపాలన కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ కావాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు సమిష్టిగా భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. అలాగే ప్రజలు తమ ఇళ్లతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని కోరారు. వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, ఇంటింటికీ వచ్చే పంచాయతీరాజ్ మరియు మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు అందజేయాలని ప్రజలకు సూచించారు. జిల్లాలో పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఉదయ్ కుమార్, కౌన్సిలర్లు, యువత, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వార్డుసభ్యులకు అవగాహన సదస్సు



నర్మెట, మార్చి 9 ప్రభాతవార్త :

నర్మెట మండలకేంద్రంలోని రైతువేదికలో ఎంపిఓ ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకట మల్లికార్జున్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు బాధ్యతలు, విధులపై ట్రేనర్స్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ట్రైనర్స్ మాట్లాడుతూ గ్రామంలోని వార్డులలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుచేసి చెత్త ట్రాక్టర్‌కు అందించే విధంగా వార్డు సభ్యులు అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా గ్రామంలోని మురుగు కాలువలు, వీధి దీపాలు, మంచినీటి సరఫరా సక్రమంగా జరిగే విధంగా చూసుకోవాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుచేసి చెత్త ట్రాక్టర్‌కు అందించని యెడల రోడ్లపైన గాని మురికి కాలువలోగాని వీధులలో గాని వేసినట్లయితే ఇళ్లవారికి రూ.500లు జరిమానా, షాపు యజమానులకు వెయ్యి రూపాయలు జరిమానా విధించే విధంగా చట్టం అమల్లోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఇందులో మహిళ సభ్యులు మహిళలందరికి కూడా తప్పనిసరిగా అవగాహన కల్పించే విధంగా చూడాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ట్రైనర్స్ శ్రీకాంత్, నరేందర్, సుజాత, శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శులు, కందకట్ల శ్రీధర్, వంశీ, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు ఆక్రమించిన వారిపై చర్యతీసుకోవాలి

**- పోచన్నపేట గ్రామస్తుల ఆరోపణలు**



బచ్చన్నపేట, మార్చి 9 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని పోచన్నపేట మేజర్ గ్రామపంచాయతీలోని వార్డులో సీసీరోడ్డు పైకి ఇళ్ల నిర్మాణదారులు అరుగులు, మెట్లుకట్టి రాకపోకలకు ఇబ్బందికరంగా మారుస్తున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని పోచన్నపేట గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ అసలే సిసి రోడ్డుపై ట్రాక్టర్ ఇరుకుగా పోవడం జరుగుతున్న క్రమంలో సీసీరోడ్ల పైకి అరుగులు కట్టడం ఎంతవరకు సమంజసమని, గ్రామంలో సిసిరోడ్లపై వరకు ఎక్కడ ఏ వార్డులో నైనా ఆక్రమించి నిర్మించిన మెట్లు అరుగులను వాటిని తొలగించాలని, పంచాయతీ కార్యదర్శికి వార్డు మెంబర్‌లకు పలుమార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా రోడ్డుపైకి అనుమతులు లేకుండా నిర్మించిన అరుగులను, మెట్లను వెంటనే తొలగించాలని, లేనిపక్షంలో ఆందోళనలు నిరసన కార్యక్రమాలు చేపడతామని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

## ప్రజావాణి ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

జనగామ టౌన్, మార్చి 9 ప్రభాతవార్త :



జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్జీదాల దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బెన్‌షాలోమ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ 157 అర్జీలను స్వీకరించారు. అలాగే దరఖాస్తులపై ఎండార్స్మెంగ్ చేసి సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. స్వీకరించిన ఆర్జీలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, క్షుణ్ణంగా పరిశీలించి సమస్యలను వెంటనే పరిశీలించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.

# డిఫాల్ట్ మిల్లర్లపై పెనాల్టీ రద్దు చేయాలి

**ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్**

**ములుగులో రైస్ మిల్లర్ల నల్లబ్యాడ్జీల నిరసన.**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.



తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి తమ సమస్యలను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మిల్లర్లు మాట్లాడుతూ రైతులు మరియు ప్రభుత్వానికి మధ్య కీలక వారధిగా పనిచేస్తున్న రైస్ మిల్ పరిశ్రమ గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని తెలిపారు. ప్రభుత్వ విధానాలు, పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులు, విద్యుత్ చార్జీల భారం, గోదాముల కొరత, ధాన్యం నాణ్యత సమస్యలు వంటి కారణాలతో మిల్లర్లు నష్టాలను చవిచూస్తున్నారని పేర్కొన్నారు. 2019-20 కరోనా కాలంలో ప్రభుత్వం భారీగా ధాన్యం కేటాయించడంతో అనేక రైస్ మిల్లులు సమయానికి సీఎంఆర్ బియ్యం అందించలేకపోయాయని తెలిపారు. హమాలీలు, గోదాముల కొరత కారణంగా ధాన్యం ఎక్కువకాలం నిల్వ ఉండి నాణ్యత దెబ్బతిందని, దీనివల్ల మిల్లర్లకు భారీ నష్టాలు వాటిల్లాయని చెప్పారు. అప్పట్లో ధాన్యం మద్దతు ధర రూ.1835 ఉండగా ప్రస్తుతం 2025-26 నాటికి రూ.2389కి పెరిగిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో డిఫాల్ట్ మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం అందించాలంటే అదనంగా లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. దీనికి తోడు ప్రభుత్వం విధించిన 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీ మిల్లర్లపై తీవ్రమైన ఆర్థిక భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కరీంనగర్ జిల్లాలో ఒక డిఫాల్ట్ రైస్ మిల్ కుటుంబానికి చెందిన మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటనను ప్రస్తావిస్తూ, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడో వంతు రైస్ మిల్లులు డిఫాల్టర్లుగా మారిన పరిస్థితి ఉందని తెలిపారు. మిల్లర్లకు ప్రభుత్వం నుంచి రావాల్సిన మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్‌పోర్ట్ చార్జీలు, డ్రైయేజ్ చార్జీలు, కస్టోడియన్ చార్జీలు కూడా గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీ, 12 శాతం వడ్డీని మాఫీ చేసి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని నాలుగు వాయిదాలలో చెల్లించే అవకాశం కల్పించాలని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రభుత్వం ను కోరింది. రైస్ మిల్ పరిశ్రమ రైతులకు మద్దతుగా నిలుస్తూ వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కీలక రంగమని, ఈ రంగం క్షీణిస్తే రైతులు, కార్మికులు, రవాణా రంగం వంటి అనేక రంగాలు ప్రభావితమవుతాయని తెలిపారు. ప్రభుత్వం మిల్లర్ల సమస్యలను పరిగణలోకి తీసుకుని తక్షణమే అనుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్‌తో పాటు అసోసియేషన్ సభ్యులు, జిల్లా వ్యాప్తంగా పలువురు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.




# పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త



సంప్రదాయ వృత్తులు నిర్వహించే కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ పథకాన్ని అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి సూచించారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవన్‌లో ఈడీసీ-ర్యాంప్ ఆధ్వర్యంలో పీఎం విశ్వకర్మ పథకంపై ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ వృత్తిదారుల ఆర్థికాభివృద్ధి మరియు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా వడ్రంగులు, కంసాలులు, కుంచెవారు, దర్జీలు, నాయీలు, మట్టి పనివారు తదితర సంప్రదాయ వృత్తిదారులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ, ఆధునిక పనిముట్లు, ఆర్థిక సహాయం అందజేస్తామని తెలిపారు. అర్హులైన వృత్తిదారులకు తక్కువ వడ్డీతో రూ.1 లక్ష వరకు రుణ సదుపాయం కల్పించడంతో పాటు శిక్షణ సమయంలో భృతి, ఉచిత టూల్‌కిట్ కూడా అందిస్తామని పేర్కొన్నారు. సంప్రదాయ వృత్తిదారులు ఈ పథకాన్ని ఉపయోగించుకుని తమ వృత్తులను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అశోక్, ఈడీసీ మేనేజర్ విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ రామేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనాలు వెంటనే చెల్లించాలి

**టియస్ యూటీఎఫ్ ములుగు**

**జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య**

ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చి 9:



కేజీబీవీ సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని టీఎస్ యుటిఎఫ్ ములుగు జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కస్తూర్బా గాంధీ విద్యాలయం, మరియు విద్యా వనరుల కేంద్రంలో సోమవారం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పోడెం సమ్మయ్య మాట్లాడుతూ .కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో, పట్టణ గురుకుల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది మరియు సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతనం చెల్లించాలని , 29 రోజుల సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, కేజీబీవీ పాఠశాలల్లో కేర్ టేకర్స్ ను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మార్చి 16వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను మరియు మార్చి 20 తేదీన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో టియస్ యుటిఎఫ్ ఏటూరునాగారం మండల అధ్యక్షులు పత్రి కిరణ్ ,కోశాధికారి మండపు సంతోష్, కేజీబీవీ ఉపాధ్యాయులు అరుణ, స్వరూప, హరిత,రమాదేవి, సమగ్ర శిక్ష ఉద్యోగులు చాట్ల రవి, కోరం సత్యారావు, శ్రీధర్, చందర్ రావు, స్వరూప, తిరుపతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

ప్రభాతవార్త ఏటూర్ నాగారం మార్చ్ 9:

ఏటూరునాగారం మండలం కోయగూడ గ్రామ పంచాయతీ లోని రాంనగర్ గ్రామం లో ఇటీవలే మృతి చెందిన తోట మల్లయ్య దశదిన కర్మ లకి బిఆర్ఎస్ ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు లక్ష్మ న్ బాబు 5016 రూపాయలు, ఉపసర్పంచ్ గార గాంధీ 25 కేజీల బియ్యం అంద జేయగా ఇట్టి ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ పోరిక సరిత, బి ఆర్ఎస్ మండల నాయకులు గార ఆనంద్ చేతుల మీద గా మృతుని కుటుంబ సభ్యులకి సోమవారం అందజేశారు వార్డ్ మెంబెర్లు ఓజ్జల స్వప్న శివ,సందు గోందు సౌందర్యరమేష్, పార్టీ కార్యకర్తలు గార నీలం, పెను మచ్చ రమేష్, అల్లి లోకానందం, తోట ముత్తయ్య, కొప్పుల సాయిబాబా, తోట లక్ష్మ య్య, పోరిక శ్రీను,తోట తిరుమల రావు, బద్ది అర్జున్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మంగపేట మండలంలోని బోరునర్సాపురంలో రైస్ మిల్ ఆస్తుల వేలం

**మంగపేట తహసీల్దార్ నోటీసులు**

**ఇతర బ్యాంకులకు అప్పు**

**వివాదాస్పదంగా రైస్ మిల్ వ్యవహారం**

మంగపేట మార్చి9, ప్రభాతవార్త.

మంగపేట మండలంలోని నర్సాపురం బోరు గ్రామంలోని సాగి సూర్యనారాయణ రాజుకు చెందిన శ్రీదుర్గా ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రభుత్వానికి బకాయిలు చెల్లించనందున తెలంగాణ రెవెన్యూ రికవరీ చట్టం, 1864 ప్రకారం. ఆస్తుల వేలం జప్తుకు సోమవారం. నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ తోట రవీందర్ తెలిపారు. తెలంగాణ రెవెన్యూ రికవరీ చట్టం, 1864 (యాక్ట్ అల్ ఆఫ్ 1864) ప్రకారం ఫారం7, (నోటీస్ ఆఫ్ సేల్ ఆఫ్ (ప్రాపర్టీస్) జారీ చేసిన నేపథ్యంలో ప్రజల సాధారణ సమాచారం కొరకు ఈ ప్రకటన విడుదల చేసినట్లు తెలిపారు. ములుగు జిల్లా మంగపేట మండలంలోని నర్సాపురం బోరు గ్రామానికి చెందిన శ్రీ దుర్గా ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించనందున సంబంధిత చట్టంలోని నిబంధనల ప్రకారం ముందస్తు నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్ణీత గడువులో బకాయిలు చెల్లించనందున సంబంధిత ఆస్తులను జప్తు చేయడం జరిగింది. ఈనేపథ్యంలో తెలంగాణ రెవెన్యూ రికవరీ చట్టం, 1864 లోని సెక్షన్ 36 ప్రకారం ఫారం7 ద్వారా ఆస్తుల విక్రయ ప్రకటన జారీ చేయబడినది. అందువల్ల కింద వివరణలో పేర్కొన్న ఆస్తులను ప్రభుత్వ బకాయిల వసూళ్ల నిమిత్తం బహిరంగ వేలం (బహిరంగ వేలం) ద్వారా విక్రయించబడును. సంబంధిత ఆస్తి వివరాలు కింది విధంగా ఉన్నాయి: ములుగు జిల్లా మంగపేట మండలం, లోని సాగి సూర్యనారాయణ రాజు పరిధిలో ఉన్న సర్వే నంబర్లు 216, 217, 218లో విస్తరించిన సుమారు ఎకరాలు 3.08 గుంటల భూమి, ఇందులో రైస్ మిల్ భవనాలు, అనుబంధ నిర్మాణాలు కలిగిన స్థలం అదేవిధంగా పై బకాయిలను వేలం 10వ తేదీన మంగళవారంకి ముందు రోజు సాయంత్రం 5.00 గంటలకు తహసీల్దార్ కార్యాలయం వరకు సంబంధిత బకాయిదారుడు లేదా ఆస్తి కలిగిన ఎవరైనా వ్యక్తి నగదు రూపంలో చెల్లించిన పక్షంలో ఆస్తి వేలం ప్రక్రియను నిలిపివేయబడును. వేలంలో పాల్గొనదలచిన వారు ఆసక్తి గల వ్యక్తులు నిర్ణీత తేదీ శనివారం ఉదయం 10.30 గం. నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సంప్రదించాలని కోరారు.



# బండ్లపాడు లోని గుత్తి కోయిల గూడెంలో వైద్య శిబిరం

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అడవి రంగాపూర్ గ్రామపంచాయతీ గ్రామమైన బండ్లపాడు గుత్తి కోయాల గ్రామాన్ని వైద్య బృందం సందర్శించి, వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వెంకటాపూర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సి. హెచ్ శ్రీకాంత్ తెలియజేశారు. ఈ శిబిరంలో (57) మంది గుత్తి కోయాల ప్రజలను పరీక్షి ంచి అవసరమైన వారికి చికిత్స అందించారు. ఈ సందర్భంలో భాగంగా నలుగురు బాలింత తల్లులను వారి పిల్లలను పరీక్షి ంచి ఆరోగ్య విద్య మరియు అవసరమైన సేవలను అందజేశారు. అదేవిధంగా ముగ్గురు గర్భవతులను నమోదు చేసుకొని వారికి టీ.టీ టీకాలు మరియు ఐరన్ !! ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లను పంపిణీ చేయడం జరిగిందని డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. అదేవిధంగా ట్రైబల్ వెల్ఫేర్ బూర్గుపేట మరియు రామంజపూర్ హాస్టల్ విద్యార్థులకు 99 రోజుల ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రత్యేక వైద్యాధికారులచే పరీక్షలు నిర్వహించి సుమారు 136 మంది విద్యార్థులను పరీక్షలు చేసి అందులో అవసరమైన వారికి చికిత్స మందులను అందజేయడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెంకటాపూర్ వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ శ్రీకాంత్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ పల్లె దావఖాన వైద్యాధికారిని డాక్టర్ చందన, ఆరోగ్య కార్యకర్త శోభారాణి, మోతీలాల్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు అన్ని రంగాల్లో అద్భుతంగా రాణించాలి

**భూక్య సుమలత పసర**

**గ్రామ పంచాయితీ సర్పంచ్**

గోవిందరావుపేట ప్రభాతవార్త

ఈ అద్భుత ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో అద్భుతంగా ప్రతిభను కనబరుస్తూ, ఆదిక్యాం లో రాణించాలని, పసర గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా సుమలత అన్నారు.సోమవారం మండలంలోని పసర గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పసర గ్రామపంచాయతీ పరిధిలో గ్రామంలో ఉన్న ప్రభుత్వ అన్ని విభాగాల్లో ఉన్న ఉద్యోగులను గ్రామంలో ఉన్న మహిళలను,



మహిళా సిబ్బంది గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ సుమలత ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం ఉద్దేశించి సర్పంచ్ భూక్య సుమలత మాట్లాడుతూ, మహిళలు అన్ని రంగాల్లో ఉండాలని మహిళా దేనికి తక్కువ కాదని ఈరోజు అని రంగాల్లో పనిచేస్తున్నారు.ఈ పని రాదు అని లేకుండా పోలీస్ విభాగంలో ఆర్మీ విభాగాల్లో ఉద్యోగాలలో అన్ని రంగాలలో పనిచేస్తూ మేము దేనికి తక్కువ కాదని ఉండాలని అన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి మహిళ తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి సంజన, కార్యదర్శి శరత్ బాబు ,వార్డ్ మెంబర్స్ , బి.రాజశేఖర్, సదా లక్ష్మీ, ఏకుల లక్ష్మీ,కురాకుల జ్యోతి, పి. శాంత, బి.బద్రమ్మ , బి.యాకూబీ, యల్.వనజ, జిమ్మ జ్యోతి, బక్క సరిత,పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తుల గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

## క్రీడలలో గెలుపోటములు సహజం

**రెండు జిల్లాల స్థాయి క్రికెట్ టోర్నీ విజేత**

**పినపాక రనరప్ పద్మపురం జట్ల కు**

**బహుమతులను అందజేసిన. కుంజా సూర్య**

మంగపేట మార్చి9, ప్రభాత వార్త.



మంగపేట మండలం లోని దోమేడా గ్రామం లో మండల యువజన కాంగ్రెస్ నాయకులు గద్దల సాయి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ కు చివరి రోజు ఫైనల్ మ్యాచ్ కీ ముఖ్య అతిధిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ !! నియోజకవర్గ యువనేత కుంజా సూర్య హాజరై విజేతలకు ట్రోఫీ తో పాటుగా బహుమతు లను అందజేశారు ఈ సందర్భంగా సూర్య గారు మాట్లాడుతూ..యువజన కాంగ్రెస్ నాయకులు సోదరుడు గద్దల సాయి దోమెడ యువత ఆధ్వర్యంలో గత పది రోజుల నుండి రెండు జిల్లాల స్థాయి టోర్నమెంట్ జరుగుతుండగా ఈ రోజున ఫైనల్ మ్యాచ్ జరుగగా మొదటి, రెండవ విజేతలు పినపాక సూర్య భాయ్ టీమ్ కరకగూడెం మండలం పద్మపురం టీమ్ లకు శుభాకాంక్షలు తెలుపుతూ ఓడినా జట్లు రేపటి రోజున మరేదైనా టోర్నమెంట్ గెలవాలని ఆకాంక్షిస్తూ ముఖ్యం గా యువత మత్తు పదార్థాలకు చెడు వ్యాసనాలకు బానిసలుగా అవ్వకుండా ఏదైనా క్రీడా ను ఎంచుకొని మన మండలం, జిల్లా, రాష్ట్ర స్థాయి కీ ఏదిగి మంచి పేరు తెచ్చుకోవాలని యువత కీ చదువు పరంగా అయినా క్రీడల పరంగా అయినా మీకు మీ సూర్య భాయ్ తోడుంటాడు అని తెలియజేస్తూ ఏ సమస్య వున్నా మీ అందరికి అండగా ఉంటానని ఈ సందర్భంగా సూర్యన్న తెలియజేశారు ఈ కార్యక్రమం లోరాష్ట్ర రవాణా సంస్థ డైరెక్టర్ వసంత శ్రీను, ములుగు మున్సిపాలిటీ కార్పొరేటర్ నల్లెల స్వాతి భరత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమరం బాలన్న లతో పాటుగా జిల్లా, నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ దంత వైద్యుల దినోత్సవం

మహబూబాబాద్ టౌన్, మార్చి9, ప్రభాతవార్త:




జాతీయ దంతవైద్య దినోత్సవం సందర్భంగా సోమవారం మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని దంతవైద్యులు ఉత్సవాన్ని స్థానిక అనిల్ గుప్తా ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొదటి దంతవైద్యుడు డాక్టర్ అనిల్‌గుప్తాను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దంతవైద్యులు వీరన్ననాయక్, లెనిన్‌చంద్ర, రాకేష్, సుమంత్ కన్నా, సురేందర్, వసుమతి, హారిక, రజిత, ఉమా పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలి

గార్ల, మార్చి9, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే ఉన్నతీకరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నేడు నిర్వహించే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని సంఘం గార్ల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాపావత్ యాదగిరి, గుగులోతు బాలాజీనాయక్‌లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంట్రాక్ట్ రెసిడెంట్స్ టీచర్లను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు జోగయ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న వారిని సస్పెండ్ చేయాలి

గార్ల, మార్చి9, ప్రభాతవార్త:

మున్నేరు, పాలేరు లింక్ కెనాల్ విషయంలో గార్ల మండలంలో రాజ్యాంగ పరమైన, చట్టపరమైన విధివిధానాలను పాటించకుండా పలు గ్రామాల్లో పోలీసుల నిర్బంధం, పహారాలో సభలు నిర్వహిస్తూ ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి, పీసా చట్టానికి విరుద్ధంగా ప్రజలను, రైతులను, రాజకీయ పక్షాలను తప్పుదారి పట్టిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న మండల అధికారులను సస్పెండ్ చేయాలని మున్నేరు జలసాధన కమిటీ కన్వీనర్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గార్ల మండల అధికారుల అనాలోచిత నిర్ణయాల వలన గార్ల మండల ప్రజలు త్రాగునీటి విషయంలో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ సత్యనారాయణ, కందునూరు శ్రీనివాస్, జంపాల విశ్వ, సక్రు, సత్యం, వెంకన్న, ఈశ్వర్‌లింగం, కొండల్‌రావు, శివాజీ, చంటి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.




ఏటూరునాగారం వార్త

## పెద్ద పామును అడవిలో వదిలిన అటవీ అధికారులు

గోవిందరావుపేట ప్రభాతవార్త



మండలంలోని దుంపెల్లి గూడెం గ్రామంలో వైకుంఠ ధామం పరిధిలో ఉన్న, వ్యవసాయం చేసుకున్న రైతు ఎర్రబెల్లి కుమార్ వరి పొలంలో పెద్ద పాము ఉందని సమాచారం ఉందని, అటవీ శాఖ అధికారులకు తెలియపరచడంతో, ఆ ప్రాంతానికి వెళ్లి దానిని చాకచక్యంగా పట్టుకొని అడవిలో సురక్షితంగా వదిలివేశారు. పెద్ద పాములు కానీ మరి ఇతర ఆటకు జంతువులు కనపడిన తమకు సమాచారం అందియాలని అటవీ అధికారులు రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చల్వాయి సెక్షన్ స్టాఫ్ తేజావత్ దీప్ లాల్, ఎఫ్ బి ఓ అర్జున్, ఎఫ్ ఎస్ ఓ లక్ష్మీనారాయణ హెల్పర్స్ కిరణ్ రాజేందర్ బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**మేకల రాధ చల్వాయి గ్రామపంచాయితీ సర్పంచ్**

గోవిందరావుపేట ప్రభాతవార్త.



చల్వాయి గ్రామ అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ మేకల రాధ అన్నారు. సోమవారం మండలంలోని చల్వాయి గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రాజశేఖర్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ రాధ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు ప్రజలు భాగస్వాములు కావడంతోపాటు వారి అమూల్యమైన సలహాలను సూచనలను నూతన పాలకవర్గానికి అందించాలని కోరారు. అనుభవజ్ఞులైన గ్రామస్తుల సలహాలు సూచనలతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని అన్నారు. నూతన పంచాయతీ పాలకవర్గానికి ప్రజలందరూ సహకరించాలని అందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని సర్పంచ్ అన్నారు.

## దశదిన కర్మలకు హాజరైన గౌరవ రాష్ట్ర మంత్రి సీతక్క సూర్య

మంగపేట మార్చి9, ప్రభాతవార్త.



మంగపేట మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన వాజేడు ఎం పి డి ఓ ఆఫీస్ సూపరింటెంట్ గా విధులు నిర్వహిస్తూ అనారోగ్యంతో మరణించిన ఉమా భారతి దశదిన కర్మలకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి సూర్య ఘన నివాళి అర్పించారు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు.కార్యక్రమములో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి పూజారి సురేందర్ బాబు,ఆర్టీఏ స్టేట్ మెంబర్ వసంత శ్రీనివాస్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు,జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యాణయ్య, జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మెంబర్ ముఠుకట్ల నరేందర్,జిల్లా కార్యదర్శి తుడి భగవాన్ రెడ్డి,మాసిరెడ్డి వెంకట రెడ్డి,ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్,బుర్గుల సతీష్,గౌతమ్,బండి మధు,సుమన్ పాల్గొన్నారు.

# కాళోజీ కళాక్షేత్రంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**మార్చు 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు కన్నులపండువగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హన్మకొండ డిసిసి అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, మహిళలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రముఖ ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు మరియు వివిధ రంగాల్లో రాణించిన మహిళా మణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా. కుడా ఛైర్మన్, డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. "సృష్టిలో మహిళ పాత్ర అనన్యం. ఇంటిని దిద్దుకోవడమే కాకుండా, నేడు పాలనలోనూ, అభివృద్ధిలోనూ పురుషులకు దీటుగా రాణిస్తున్న మహిళా శక్తికి నా అభివందనం," అని ఆయన కొనియాడారు. హన్మకొండ జిల్లా అభివృద్ధిలో మహిళా సంఘాల కృషి మరువలేనిదని, మహిళా సాధికారత కోసం మరిన్ని ప్రత్యేక ప్రాజెక్టులు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. మహిళల భద్రత, ఆరోగ్యం మరియు ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్న విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. ప్రతి మహిళా ఒక విజేతగా ఎదగాలని, అడ్డంకులను అధిగమించి ఆకాశమే హద్దుగా రాణించాలని పిలుపునిచ్చారు. మహాలక్ష్మి ్మ పథకం ఉచిత బస్సు ప్రయాణం), మహిళా సంఘాలను పారిశ్రామికవేత్తలుగా మార్చడం కోసం మహిళలకు సోలార్ ప్లాంట్ల నిర్వహణ, విజయా డైరీ పార్లర్ల ఏర్పాటు వంటి అవకాశాలు కల్పిస్తున్నాము, డ్వాక్రా సంఘాల సభ్యుల కోసం ప్రభుత్వం కొత్త బీమా పాలసీని తీసుకురానున్నామని, బ్యాంకు రుణం తీసుకున్న మహిళా సభ్యురాలు మరణిస్తే, ఆ రుణ భారం కుటుంబంపై పడకుండా ఇన్సూరెన్స్ రక్షణ కల్పిస్తామని అన్నారు. మహిళలు సొంతంగా డైరీ వ్యాపారం ప్రారంభించడానికి ఆర్థిక సహాయం దీని ద్వారా నెలకు ..20,000 నుండి ..40,000 వరకు సంపాదించే అవకాశం ఉంటుంది. అర్హులైన ఒంటరి మహిళలకు ప్రభుత్వం నెలకు ..1,000 నుండి ..2,016 వరకు ఆర్థిక సహాయాన్ని పెన్షన్ రూపంలో అందిస్తుంది. పేద మైనారిటీ మహిళలకు, వితంతువులకు మరియు విడాకులు తీసుకున్న మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ మరియు ఆర్థిక సహాయం అందిస్తామని, మైనారిటీ మహిళా యోజన పథకం కింద ఒంటరి మహిళలు మరియు వితంతువులకు ..50,000 వరకు ఆర్థిక సహాయం అందించబడుతుందని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలలోని మహిళలకు ప్రసూతి సమయంలో ఆర్థిక సహాయం అందించబడుతుందని తెలిపారు. నిరాశ్రయులైన పేద కుటుంబాలకు, ముఖ్యంగా మహిళల పేరు మీద ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులను, సామాజిక కార్యకర్తలకు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి స్వయంగా సత్కరించి, వారికి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం స్థానిక కళాకారులు మరియు విద్యార్థులచే మహిళా శక్తిని చాటిచెప్పే నృత్య, సంగీత ప్రదర్శనలను తిలకించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంత్రాంగ అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# సబ్సీడీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ

## అధికారుల నిరక్ష ్యం వల్ల బడ్జెట్ వెనక్కి వెళ్లే పరిస్థితి


**ధర్మసాగర్, మార్చి09 (ప్రభాతవార్త )**

:రైతుల సాగు ఖర్చులు తగ్గించి వ్యవసాయాన్ని ఆధునీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానైజేషన్ పథకం కింద ధర్మసాగర్ మండలం వ్యవసాయ శాఖ కార్యాలయ ఆవరణంలో రైతులకు సబ్సీడీపై వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు యంత్ర పరికరాలను అందజేశారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి దిగుబడులు పెంచుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం రైతులకు వివిధ పథకాల ద్వారా సహాయం అందిస్తూ వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు కృషి చేస్తోందని తెలిపారు. అధికారుల నిరక్ష ్యం వల్ల బడ్జెట్ వెనక్కి వెళ్లే పరిస్థితి అయితే మండలంలో ఈ పథకానికి సంబంధించిన సబ్సీడీ నిధులపై వ్యవసాయ అధికారులు రైతులకు సరైన అవగాహన కల్పించకపోవడంతో కేటాయించిన బడ్జెట్ పూర్తిగా వినియోగం కాకుండా వెనక్కి వెళ్లే పరిస్థితి నెలకొన్నట్లు రైతులు పేర్కొంటున్నారు. పథకం గురించి రైతులకు సమాచారం అందించడంలో నిరక్ష ్యం కారణంగా పలువురు రైతులు ఈ అవకాశాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యవసాయ అధికారుల నిరక్ష్యాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు కూడా నిరక్ష ్యంగా స్పందించారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులకు అందాల్సిన సబ్సీడీ నిధులు వృథా కాకుండా అధికారులు చొరవ తీసుకుని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.

# సబ్సీడీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ అధికారుల నిరక్ష్యం

**ధర్మసాగర్, మార్చి09 (ప్రభాతవార్త )**

రైతుల సాగు ఖర్చులు తగ్గించి వ్యవసాయాన్ని ఆధునీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానైజేషన్ పథకం కింద ధర్మసాగర్ మండలం వ్యవసాయ శాఖ కార్యాలయ ఆవరణంలో రైతులకు సబ్సీడీపై వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి రైతులకు యంత్ర పరికరాలను అందజేశారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించి దిగుబడులు పెంచుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం రైతులకు వివిధ పథకాల ద్వారా సహాయం అందిస్తూ వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు కృషి చేస్తోందని తెలిపారు. అధికారుల నిరక్ష ్యం వల్ల బడ్జెట్ వెనక్కి వెళ్లే పరిస్థితి అయితే మండలంలో ఈ పథకానికి సంబంధించిన సబ్సీడీ నిధులపై వ్యవసాయ అధికారులు రైతులకు సరైన అవగాహన కల్పించకపోవడంతో కేటాయించిన బడ్జెట్ పూర్తిగా వినియోగం కాకుండా వెనక్కి వెళ్లే పరిస్థితి నెలకొన్నట్లు రైతులు పేర్కొంటున్నారు. పథకం గురించి రైతులకు సమాచారం



అందించడంలో నిరక్ష ్యం కారణంగా పలువురు రైతులు ఈ అవకాశాన్ని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యవసాయ అధికారుల నిరక్ష్యాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు కూడా నిరక్ష ్యంగా స్పందించారని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులకు అందాల్సిన సబ్సీడీ నిధులు వృథా కాకుండా అధికారులు చొరవ తీసుకుని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిశుభ్రత కార్యక్రమాలు

**పరకాల మార్చి 9 ( ప్రభాతవార్త )**

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భేతి సంతోష్ కుమార్ అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వ ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అధ్యాపకులు కళాశాలలోని తరగతి గదులను, బెంచీలను పరిశుభ్రం చేశారు. కళాశాల ఆవరణలోని చెట్లపొదలను, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు స్వచ్ఛభారత్ అనే అంశంపై మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి వ్యాధులు ప్రభావం ఉండదని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను చైతన్యవంతం చైతన్య పరచడం జరిగింది. వాలంటీర్లు ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ అన్నం శ్రీనివాస్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ మల్లయ్య, స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ అల్లిశాల అశోక్, డాక్టర్ కల్పన, బి మహేందర్ రావు, డాక్టర్ టి భీమ్రావు, డాక్టర్ జి పావని, డాక్టర్ ఏ రమేష్, డాక్టర్ జి రామకృష్ణ, ఎం సమ్మయ్య, ఎస్ రాజశ్రీ, డాక్టర్ జి రాజేశ్వరరావు, డాక్టర్ జి స్వప్న, డాక్టర్ డి సంజయ్ కుమార్, పవన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిశుభ్రత కార్యక్రమాలు







# సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం




**మార్చి 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:సమాజ అభివృద్ధిలో మహిళ పాత్ర కీలకమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ దంపతులు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని అన్నారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళల అభ్యున్నతికి ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలను వారు వివరించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మహిళా ఉద్యోగులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు, కార్పొరేటర్లు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనంలో పరిశుభ్రత కార్యక్రమం




**ధర్మసాగర్, మార్చి 9 (ప్రభాతవార్త)**

:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ధర్మపురం గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాన్ని స్వచ్ఛంగా, పచ్చగా ఉంచాలనే లక్ష ్యంతో వనంలో క్లీనింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొమ్మినేని రమాదేవి-రఘోత్తం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బొలిశెట్టి భాస్కర్ పాల్గొని పరిశుభ్రత పనులను పర్యవేక్షి ంచారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బొలిశెట్టి భాస్కర్ గ్రామ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణ కోసం 5 కే రన్ కార్యక్రమం

**పోచమ్మ మైదాన్ నుండి వేయిస్తంభాల ఆలయం వరకు కొనసాగిన రన్.. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**




వరంగల్ సిటీ మార్చి 9 ప్రభాతవార్త

ఆరోగ్య సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు 5కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం అమలులో భాగంగా సోమవారం జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో పోచమ్మ మైదాన్ నుంచి హనుమకొండ వెయ్యిస్థంభాల ఆలయం వరకు నిర్వహించిన 5కే రన్‌ను వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్‌లతో కలిసి మేయర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతిరోజు ప్రజల భాగస్వామ్యంతో వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినట్లు తెలిపారు. ప్రజల సహకారం, భాగస్వామ్యం ఉన్నప్పుడే ఏ అభివృద్ధి కార్యక్రమం అయినా విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ హెల్త్ రన్ నిర్వహించామని తెలిపారు. గ్రేటర్ వరంగల్ ప్రజలకు తాగునీటి సరఫరా, పారిశుధ్యం వంటి సేవలను జీడబ్ల్యూఎంసీ ద్వారా అందిస్తున్నామని మేయర్ అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ, ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి 5కే రన్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని, ప్రజల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంచేందుకు ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఆరోగ్యానికి మించిన ఆస్తి ఏదీ లేదని, ఆరోగ్యంగా ఉంటేనే జీవితంలో విజయాలు సాధించగలమని అన్నారు. ఈ ర్యాలీ ద్వారా ఆరోగ్యకర జీవన విధానంపై ప్రజల్లో అవగాహన కల్పించారు అనంతరం అధికారులు, యువత, ప్రజలు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి, బస్వరాజు కుమారస్వామి, జన్ను శిభారాణి, అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సీహెచ్ఎంఓ డా. రాజా రెడ్డి, సీహెచ్ఓ రమేష్, హనుమకొండ డీవైఎస్ఓ అశోక్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఎంహెచ్ఓ డా. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.




## అపర చాణిక్యుడు "కూసం రాజమోళి" అమర్ రహే

**వామపక్ష పార్టీ నాయకులు**

గీసుగొండ ప్రభాతవార్త.



తెలంగాణ ,వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని జాతీయ ఉత్తమ గ్రామపంచాయతీ అయిన గంగాదేవి పల్లి రాజనీతిజ్ఞుడు (కౌటిల్యుడు) కూసం రాజమోళి వీరి సేవలు అమోఘం, అత్యంత ప్రశంసనీయం. నేడు వీరు లేరు, ఎప్పటికీ తిరిగి రారు. ఆదివారం రోజున సాయంత్రం గుండె నొప్పితో బాధపడుచుండగా వారి కుటుంబ సభ్యులు హాస్పటల్ కు తీసుకపోతున్న క్రమంలో మార్గమధ్యంలో తుది శ్వాసను విడిచారు. ఈ సంఘటన ఆకాశంలోని వేగుచుక్క రాలిపోయిన చందాన అనిపించింది. వీరి గ్రామము గంగదేవిపల్లి 1180 ఓట్లు ఉన్నకుగ్రామము. ఈ గ్రామంలో ప్రజలు అనేక ఇబ్బందులను, సమస్యలను, అవసరాలు, ఆర్థిక కుంగుపాట్లుతో సతమతమవుతున్న విధానాన్ని గ్రహించి ఎలాగైనా ఈ సమస్యల నుంచి నా గ్రామ ప్రజలను కాపాడుకుంటానని ఒక దీక్ష లాగా కంకణం కట్టుకొని ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తనకు ఎన్ని అవమానాలు ఎదురైనా భరించి గ్రామాన్ని అన్ని రంగాలలో గ్రామ ప్రజల సహాయ సహకారాలతో అభివృద్ధిని సాధించి నేడుగంగాదేవి పల్లి గ్రామాన్ని ప్రపంచ చిత్రపటంలో ఒక మెరిసే నక్షత్రము లాగా ప్రతిష్టించిన వ్యక్తి కూసం రాజమోళి. వీరు ఇకలేరు తిరిగి రారు. వీరు సాధించినటువంటి ప్రగతిని మన రాష్ట్రం, దేశమే కాకుండా అంతర్జాతీయంగా ప్రపంచ దేశాలు గ్రహించి దాదాపు 83 దేశాలు గంగాదేవి పల్లి ను సందర్శించి కూసం రాజమోళి గారి "విజన్" ను తెలుసుకొని వారి దేశాలలో ప్రవేశపెట్టారు. ప్రగతిని సాధించారు. గంగాదేవి పల్లి లో అమలుపరిచిన ప్రతి ఒక్క పని ఆదర్శమే అనిచెప్పవచ్చు. మద్యపాన నిషేధం, గ్రామ సంపూర్ణ పారిశుద్ధం, మంచినీటి సౌకర్యం, విద్యా, వైద్య రంగాలలో సాధించిన ప్రగతి, రోడ్ల సౌకర్యం, మహిళా సంఘాల అభివృద్ధి మహిళలు గ్రామానికి దోహదపడే ధోరణి ఇవన్నీ కూడా ప్రత్యేకతలే. వీటన్నింటి సాధనకు మూలకర్త నేడు మన నుండి విడిపోతున్న కూసం రాజమోళి గారే. గ్రామ నిర్వాహణ సామర్థ్యాన్ని చూసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ , ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీరందరూ వారి సేవలను ప్రశంసించారు వారికి కావలసిన సహాయ సహకారాలను అందించారు. మరొక ప్రత్యేకత ఏమిటంటే వీరి అంతిమ దహన సంస్కారాలకు రాష్ట్రంలోని అన్ని పార్టీల ప్రధాన నాయకులు వచ్చి నివాళులు అర్పించడం, అంతిమ దహన సంస్కారాలలో పాల్గొనడం ఒక ప్రత్యేకత. వీరి అంతిమ యాత్రకు వచ్చిన ప్రతి ఒక్కరూ వారి కుటుంబ సభ్యులకు, ,గ్రామ ప్రజలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రభుత్వ కార్యక్రమాలతోనే కళాశాలల అభివృద్ధి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. పోచయ్య

వర్ధన్నపేట/మార్చి 09 ప్రభాత వార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రభుత్వ కళాశాలల సమగ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. పోచయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం కళాశాల ఆవరణలో ఎన్.ఎస్.ఎస్ విభాగం, అధ్యాపక బృందం మరియు విద్యార్థుల ఆధ్వర్యంలో విస్తృతంగా పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా తరగతి గదులు, లేబరేటరీలు, స్టాఫ్ రూమ్‌లను శుభ్రం చేశారు. లైబ్రరీ , ఆఫీస్ రూముల్లో ఉన్న సామగ్రిని క్రమబద్ధీకరించారు. విద్యార్థులకు అవసరమైన త్రాగునీటి సదుపాయాల నిర్వహణను పరిశీలించి, మెరుగుపరిచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల పరిశుభ్రత, నిర్వహణలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యతగా ఇటువంటి సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్.ఎస్.ఎస్ కన్వీనర్ డాక్టర్ ఎం. రెడ్డప్ప, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. రాజు, అధ్యాపకులు డాక్టర్ బి. విష్ణుకుమార్, డాక్టర్ జి. రజిత, డాక్టర్ సిహెచ్. స్నేహలత రెడ్డి, డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ సంపత్ రెడ్డి, డాక్టర్ ఎం. శ్రీనివాస్, డాక్టర్ కె. సంధ్య, డాక్టర్ పి. ఈ. సుధారాణి, డాక్టర్ బి. శ్వేత, కె. జ్యోత్స్నలతో పాటు నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కూసం రాజమోళి పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎంఎల్ఏ ప్రకాశ్ రెడ్డి

గీసుగొండ ప్రభాతవార్త.

గీసుగొండ మండలంలోని గంగదేవిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కూసం రాజమోళి నిన్న గుండెపోటుతో మరణించగ స్థానిక శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నేడు అపారమైన రాజకీయ అనుభవం ఉన్న ప్రపంచ చరిత గల ఒక గొప్ప సామాజికవేత్తను కోల్పోయింది అని కలత చెందారు. వారు అన్ని విధాలుగా నాకు అండగా ఉండేవారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.గ్రామ ప్రజలను ఉద్దేశించి గ్రామము నుండి రాజమోళి లాంటి నాయకులు, సామాజికవేత్తలు తయారు కావాలని అన్నారు.

## మామునూరు గ్రామాన్ని మండల కేంద్రం చేయాలి

**మండల సాధన కమిటీ డిమాండ్**

**కలెక్టర్,ఎమ్మెల్యేలు,జిల్లా ప్రభుత్వ అధికారులకు వినతులు**

వరంగల్ సిటి మార్చి9 ప్రభాతవార్త




మామునూరు గ్రామాన్ని మండల కేంద్రం చేయాలని మామునూరు మండల సాధన సమితి డిమాండ్ చేసింది.సోమవారం మండల సాధన సమితి కన్వీనర్ ఎర్ర విజయ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు,వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వరంగల్ కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద లకు మామునూరు ను మండల కేంద్రం చేయాలని వినతి పత్రాలు సమర్పించారు. గ్రేటర్ వరంగల్ విలీన గ్రామాలైన బొల్లి కుంట,నక్కల పెల్లి, గాడ పెల్లి,గుంటూరు పల్లి, తిమ్మాపురం,అల్లిపురం, మామునూరు,సింగారం గ్రామాలతో పాటు కుమ్మరి పల్లి,కెసిఆర్ నగర్,ఝాన్సీ నగర్,మామునూరు క్యాంప్,లక్ష్మీ ్మపురం,పెన్షన్ పూర్,బెస్తన్ చెరువు, జక్కలొద్ది,సత్య సాయి నగర్, లెనిన్ నగర్, సాయి నగర్,రామ్ గోపాలపురం, గణేష్ నగర్,నల్ల గుంట, తదితర విలీన గ్రామాలను కలుపుతూ మామునూరు ను మండల కేంద్రం చేయాలని మండల సాధన సమితి కన్వీనర్ ఎర్ర విజయ్ కోరారు.1932లో మామునూరు రైతులకు చెందిన 19 వందల ఎకరాల వ్యవసాయ సాగు భూమిని ఆనాడు ఎయిర్ పోర్టు నిర్మాణం కోసం స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. ఆనాటి నుండి మామునూరు రైతులకు ఎలాంటి వ్యవసాయ భూములు లేక ఆర్థికంగా కుటుంబాలు చితికి పోయినట్లు విజయ్ తెలిపారు. సుమారు 100 ఏళ్ల నుంచి మామునూరు ప్రజలు వెనుకబడిపోయారని అన్నారు.స్థానిక ప్రజలకు కనీసం ఇండ్లు కట్టుకోవడానికి గుంట భూమి కూడా లేకుండా పోయిందని గ్రామస్తులు ఎమ్మెల్యేలు,ప్రభుత్వ అధికారులకు వివరించారు.ఈ కార్యక్రమంలో గంటా నరేందర్ రెడ్డి,మల్లాడి తిరుపతిరెడ్డి, సింగారపు దేవానందం,మాదిరెడ్డి పాపిరెడ్డి,ఎర్ర ఆశీర్వాదం, కలకోట్ల కుమారస్వామి, నోముల షణ్ముఖ రెడ్డి, సింగారపు అరుణ, దురిశెట్టి వెంకటలక్ష్మి ్మ, భూం పల్లి జయశంకర్,నల్ల తీగల కోటేశ్వర్,ఎండి జమీరుద్దీన్, ఇనుముల ఎలిషా మడిపల్లి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి కి సన్మానం

వర్ధన్నపేట/మార్చి 09 ప్రభాత వార్త



నూతనంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలు గా నియామకం అయిన ఎర్రబెల్లి స్వర్ణని హన్మకొండ లోని వారి స్వగృహం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాల్వతో సన్మానం చేసిన మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్ణకంటి పార్వతమ్మ,వర్ధన్నపేట మహిళ అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత,వైస్ ప్రెసిడెంట్ మాలతి రెడ్డి వివిధ విభాగాల మహిళ కాంగ్రెస్ మహిళలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలి





**- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**
**- పథకాల ప్రయోజనాలు అందేలా జిల్లా యంత్రాంగం కృషి**
**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లావణ్యరెడ్డి, చిల్పూరు బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్ శ్రీధర్ రావు, గ్రంథాలయ సంస్థ కమిటీ ఛైర్మన్ మారుజోడు రాంబాబుతో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఆరంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందుగా అందరు మహిళామణులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలు రాజకీయంగా, సామాజికంగా ఆర్థికం గా ముందడుగు వేస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎందరో మహిళలు తమహక్కులకోసం పోరాటాలు చేస్తున్నారన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, కోట్లలో వ్యాపా రం చేస్తున్న మహిళాసంఘాలు ఉన్నా యని, అది దేశానికే చాలా గర్వకారణమని తెలిపారు.

**- పథకాల ప్రయోజనాలు అందేలా జిల్లా యంత్రాంగం కృషి..: జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తోన్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా వ్యవస్థను విస్తరించడంతో పాటు మహిళలకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటూ, తల్లులు, శిశువుల ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు. నిజమైన మహిళా సాధికారత ఇంటి నుంచే ప్రారంభమవుతుందన్నారు. తదనంతరం జిల్లా అధికారులను శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రాలను అందజేశారు. అదే విధంగా వివిధ శాఖల ఉద్యోగినులకు ప్రశంసాపత్రాలతో పాటు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ కోదండరాములు, డీసీపీఓ రవికాంత్, మిషన్ శక్తి కోఆర్డినేటర్ శారద, పలు శాఖల జిల్లా అధికారులు, మహిళా పోలీసు అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల వరిపంట ఎండిపోయే ప్రమాదం..!





**- తక్షణమే సాగునీరు అందించాలని మంత్రి, అధికారులకు వినతి**
**- లేకుంటే ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం ఇవ్వాలి**
**- మాజీ మంత్రి ఎర్రబెల్లి డిమాండ్**

దేవరుప్పుల, మార్చి 9 ప్రభాతవార్త :

సాగునీరు అందక రైతులు విత్తిన వరిపంట ఎండిపోయే ప్రమాదం ఉందని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం దేవరుప్పుల మండలంలోని లకావత్ తండా, మాల్యా తండాలో రైతుల ఎండిపోయిన వరి పంటలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ధరావత్‌తండాలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటి పోవడంవల్ల బోర్లు ఆగిపోస్తున్నాయని, కొన్ని బోర్లు వట్టిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రైతులు వేసుకున్న వరిపంట పదిరోజుల్లో ఎండిపోయే ప్రమాదం ఉందని, వెంటనే ప్రభుత్వం స్పందించి రిజర్వాయర్ల ద్వారా పాలకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో గోదావరి జలాలతో చెరువులు, కుంటలు, వాగులు, వంకలు, చెక్‌డ్యాంలు నింపాలని ఆయన కోరారు. ఈ విషయమై రైతుల పంటలు పరిశీలించిన అనంతరం ఆయన రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులతో ఎర్రబెల్లి దయాకర్‌రావు ఫోన్‌లో సంభాషించి రైతుల గోడును ఆయన వారికి వివరించారు. రాజకీయాలకతీతంగా రైతులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఈసందర్భంగా వారికి విజ్ఞప్తి చేశారు. సాగునీటి విషయంలో ముందస్తు సమాచారం ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్ల రైతులు ఆశలు పెట్టుకొని వరినాట్లు వేసుకున్నారని ఆయన తెలిపారు. రైతు సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే నీటిని విడుదలచేసి పాలకుర్తి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. వరి పంట చివరి దశలో ఉన్నందున వెంటనే సాగునీరు అందిస్తే రైతులపంట చేతికి వస్తుందని ఆయన వివరించారు. వెంటనే రెండు రోజుల్లో సాగునీరు అందిస్తే సస్యశ్యామలం అవుతుందని ఆయన అన్నారు. లేనిపక్షంలో రైతులకు ఎకరా వరిపంటకు రూ.30వేలు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టుద్వారా రైతులకు సాగునీరు అందించి సస్యశ్యామలం చేశామని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బస్వమల్లేశం, నాయకులు వంగ అర్జున్, కత్తుల విజయ్‌కుమార్ రెడ్డి, కోటాటి నరసింహులు, ఇంటి మల్లారెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీమంత్రి పరామర్శ

దేవరుప్పుల, మార్చి 9 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు తాటిపెల్లి మహేష్ తండ్రి కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా సోమవారం ఆయనతో పాటు కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధ్యత కుటుంబాన్ని ఆయన ఓదార్చారు. కార్యక్రమంలో మండల నాయకులు బిఆర్‌ఎస్ పార్టీ కుటుంబ



సభ్యులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జనగామ వార్త



## హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ సద్వినియోగం చేసుకోవాలి



బచ్చన్నపేట, మార్చి 9 ప్రభాతవార్త :

14సంవత్సరాల బాలికలు హెచ్‌పివి వ్యాక్సినేషన్ సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సృజనలు తెలిపారు. సోమవారం హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్‌పివి వ్యాక్సినేషన్ ప్రవేటు ఆసుపత్రులలో రూ.12వేల విలువ ఉంటుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. కాబట్టి 14సంవత్సరాల బాలికలు వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మండలంలో 14 సంవత్సరాల బాలికలు సుమారు 274 మందిని గుర్తించి వారికి సమాచారం అందించి హెచ్‌పివి వ్యాక్సినేషన్ వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ఉమా, ఆదిలక్ష్మీ, అరుణ్, రాము, దీప్తి, సల్మా, వరుణ్, నర్సింగ్ ఆఫీసర్లు, సిబ్బంది, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుసుంబాయితండాలో చెత్త తొలగింపు

రఘునాథపల్లి, మార్చి 9 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలంలోని కుసుంబాయితండా గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్‌నాయక్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో పేరుకుపోయిన ఘనచెత్తను తొలగించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ఎలక్ట్రానిక్ చెత్త (ఈ-వెస్ట్)ను ప్రత్యేకంగా సేకరించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతీగ్రామస్థుడి బాధ్యత అని తెలిపారు. ఇంటి చెత్తను, అలాగే పాడైన ఎలక్ట్రానిక్ వస్తువులను రోడ్లపై లేదా కాలువల్లో వేయకుండా ప్రత్యేకంగా సేకరణకు అందజేయాలని గ్రామస్థులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, మహిళలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి



బచ్చన్నపేట, మార్చి 9 ప్రభాతవార్త :

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సిపిఎంపార్టీ చిన్న రామంచర్ల గ్రామశాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎంపార్టీ మండల సీనియర్ నాయకులు రామగల్ల అశోక్, మండల కమిటీ సభ్యులు అన్నబోయిన రాజు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుల నల్ల చట్టాలు తీసుకొచ్చి రైతుల నడ్డి విరిచిందని, అలాగే లేబర్ కోడ్‌చట్టాలను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాసిన కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి బుర్రి సుధాకర్, నాయకులు కొత్తపల్లిబాల నరసయ్య, గుడికందుల కనకయ్య, కంత్రి ఐలయ్య, గంధమాల మనోహర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోటీ పరీక్షలకు శిక్షణ

**నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఆప్టిట్యూడ్ టెస్ట్ మరియు రీజనింగ్ స్కిల్స్ పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం కళాశాల టాస్క్ కోఆర్డినేటర్ ఎంఎంకె రహీముద్దీన్ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను పొందాలంటే ఆప్టిట్యూడ్, రీజనింగ్ నైపుణ్యాలు ఎంతో అవసరమని తెలిపారు. ఎలాంటి పోటీ పరీక్షల కైనా ఈ శిక్షణ అవసరమని ఉన్నత చదువుల కోసం కూడా ఈ శిక్షణ దోహదపడుతుందని, ఈ కార్యక్రమం విద్యార్థుల ఆలోచనా సామర్థ్యాన్ని పెంచి పోటీ పరీక్షల్లో విజయాన్ని సాధించేందుకు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులందరూ




ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. టాస్క్ జిల్లా బాధ్యులు రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు ఉద్యోగావకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు అనేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని సూచించారు. టాస్క్ కళాశాల కోఆర్డినేటర్ ఎం.ఎం.కె. రహీముద్దీన్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆప్టిట్యూడ్, రీజనింగ్ అంశాల్లో అవగాహన పెంపొందించుకోవచ్చని చెప్పారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ అనుమతితో ఇలాంటి కార్యక్రమాలు మరికొన్ని నిర్వహించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును పునాదులు వేస్తామని పేర్కొన్నారు. శిక్షకుడు రాజేష్ విద్యార్థులకు ఆప్టిట్యూడ్ మరియు రీజనింగ్‌కు సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలను వివరించి, పోటీ పరీక్షల్లో ఎలా సమాధానాలు వేగంగా, సరైన విధంగా ఇవ్వాలో ప్రాయోగికంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమీక్ కోఆర్డినేటర్ డాక్టర్ కందాల సత్యనారాయణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎస్.కమలాకర్, కెరీర్ గైడెన్స్ కన్వీనర్ డాక్టర్ సోమయ్య, ఎన్ ఎస్ ఎస్ జిల్లా బాధ్యులు డాక్టర్ ఎం రాంబాబు, అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## దేవాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ ను కలిసిన ధర్మకర్తలు



**నల్లబెల్లి, మార్చి 9, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఎం హనుమంతరావు ఐఏఎస్ ను నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ ధర్మకర్తలు తాటిపెల్లి.సోదరులు సోమవారం హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం హనుమంతరావుకు దేవాలయం పక్షాన జ్ఞాపికను అందజేశారు. గతంలో జిల్లా కలెక్టర్ గా పని చేసిన హనుమంతరావు ఈ కుటుంబానికి సన్నిహితుడు కావడంతో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తాటిపెల్లి.బ్రదర్స్ తెలిపారు.

# పెంచిన వంట గ్యాస్ ధరలు తగ్గించాలి

**-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన**

**నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వంట గ్యాస్ ధరలు పెంచి మహిళలకు కేంద్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చే కానుక అని సిపిఎం పట్టణ కార్యదర్శి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలను పెంచడాన్ని నిరసిస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్డు కూడలి వద్ద నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ నిన్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్యాస్ ధరలను పెంచి కేంద్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద కానుకే ఇచ్చిందని ఎద్దేవా చేశారు. మహిళల గురించి గొప్పలు చెప్పే బిజెపి ప్రభుత్వం మహిళలను వంటగదికి పరిమితం చేయడంలో మనువాద బిజెపి ముందంజలో ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి



వచ్చిన తర్వాత వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు నిరంతరాయంగా పెరుగుతున్నాయని విమర్శించారు.

యుద్ధం నెపంతో వంట గ్యాస్ పై 60 రూపాయలు, వాణిజ్య సిలిండర్ పై 115 రూపాయలు పెంచారని, మరి యుద్ధాలు లేనప్పుడు అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గినప్పటికీ భారతదేశంలో ధరలు ఎందుకు పెంచారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో దీర్ఘకాల ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్, ఎండీ ఫరీదా, వజ్జంతీ విజయ, బిట్ర స్వప్న, హన్మకొండ సంజీవ , లక్క రాజు, రుద్రరపు లక్ష్మి, నాయకులు గణిపాక విలియంకెరీ, బి లక్ష్మి, యాకలక్ష్మి, ఇటిపాముల వెంకన్న, కందికొండ సంతోష్, దాసరి నరేశ్, జార్జ్ విక్టర్ నర్సింహ రాములు, పైస గణేశ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త**

కేజీబీవీ, యుఆర్ఎస్, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని టీఎస్‌యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్ అన్నారు. సోమవారం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో మహేశ్వరం శివార్లో గల అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్(యూఆర్ఎస్)లో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కందగట్ల రమేష్ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా కేజీబీవీ, యూఆర్ఎస్, ఎస్ఎస్ఏ ఉద్యోగులందరూ చాలీచాలని వేతనంతో పనిచేస్తున్నారన్నారు. వారికి ప్రభుత్వం వెంటనే మినిమం టైం స్కేల్ మంజూరు చేయాలన్నారు. హెల్త్ కార్డ్స్ మంజూరు చేయాలన్నారు. సాధారణ సెలవులు కూడా ప్రభుత్వ ఉపాధ్యాలాగే కల్పించాలన్నారు. అదేవిధంగా ప్రమాద బీమా కల్పించాలన్నారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మా నిరసనకు ప్రభుత్వం స్పందించకపోతే.. రాబోయే రోజులలో పోరాటం ఉధృతం చేసి. మార్చ్ 20 తారీఖున చలో అసెంబ్లీ కార్యక్రమం కూడా చేపడతామని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి న్యాయబద్ధమైన కోరికలను తీర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యూటీఎఫ్ నర్సంపేట మండల అధ్యక్షులు మహమ్మద్ రాయబోసు, ప్రధాన కార్యదర్శి పేరబోయిన కుమారస్వామి, ఉపాధ్యక్షులు. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కళాసేవకు గుర్తింపుగా పల్లె రాములుకు దక్కిన గౌరవం

**నర్సంపేట, మార్చి 9, ప్రభాతవార్త**

కళాసేవను నమ్ముకుని వివిధ కార్యక్రమాలు చేపట్టిన పల్లె రాములు అందుకు గుర్తింపుగా అరుదైన గౌరవం దక్కింది. కళారంగంలో తనకంటు ఓ ప్రత్యేగ గుర్తింపును సంపాదించుకుని, తెలంగాణ యాస బాషలతో తనదైన పద్దతిలో పల్లే బతుకులను ప్రపంచానికి చాటిచెప్పుతున్న, పల్లె రాములు తెలంగాణ రాష్ట్ర షోషల్ మీడియా ఉత్తమ హస్యనటుడుగా ఎంపియ్యారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను చైతన్యపరిచే విషయాలను తనదైన పద్దతిలో వ్యంగ్యంగ వివరిస్తూ తనకంటూ ఓ ప్రత్యేకతను సంపాదించుకన్నారు పల్లే రాములు. పల్లే రాములు యూట్యూబ్ చానల్ పేరుతో తను తీస్తున్న షార్ట్ ఫిలిమ్స్ పల్లేల్లోని జీవన విదానాలు, పద్దతులను కళ్ళకు కట్టినట్టుగా చూపిస్తుంటారు. ఇది గుర్తించిన శ్రీ వివేకానంద సేవా సమితి నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమంలో భాగంగ పల్లె రాములుకు ఈ అవార్డును ఇస్తున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా పల్లే రాములు మాట్లాడుతూ ఇలాంటి సత్కారాలకు, నా పేరు ప్రతిష్టలకు కా ం ణ ం త న్ న్ ం



అభిమానిస్తున్న తెలుగు ప్రజల అభిమానమే అని అన్నారు. ఈ అవార్డుతో నాకు మరింత బాద్యత పెరిగిందని తెలిపారు. ఇందుకోసం నా వీడియోలు చూస్తున్న ప్రతీ ఒక్కరినీ సాద్యమైనంత వరకు నవ్విస్తూనే ఉంటానని అవార్డు గ్రహీత పల్లె రాములు చెప్పారు.

## మృతురాలు కుటుంబానికి నాయకుల పరామర్శ

**చెన్నారావుపేట, మార్చి 9, ప్రభాతవార్త**

మండలంలోని అమీనాబాద్ గ్రామంలో మృతురాలి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. గ్రామానికి చెందిన గోవిందు సమ్మక్క అనే హితురాలు సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వగృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులని పరామర్శించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దార రంజిత్, పత్తి నాయక్ తండ



సర్పంచ్ జాటోత్ రవి నాయక్, ఉప సర్పంచ్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, నర్సంపేట ఆత్మ డైరెక్టర్ కర్దూరి రాజు, వార్డు సభ్యులు దయ్యాల రాజు, సునీతవెంకన్న, మాజీ సర్పంచులు బండి బాలరాజు, సిద్దన మల్లేశం, స్వామి నాయక్, రాములు నాయక్, గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు బాణోత్ రవి నాయక్, ఉరుగొండ కుమారస్వామి, సంపత్, శరవణన్, మోగులోజు దామోదర్, దామోదర్ రెడ్డి, సంబిరెడ్డి, గుండ బోయిన రమేష్, కార్తిక్, రాజు, గోనె స్వామి, తిరుపతి, బండి దిలీప్, రఘు ప్రసాద్, జాటోతు రఘు, పెండ్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# 19 ఏళ్లుగా సేవలు.. మరి క్రమబద్ధీకరణ ఎప్పుడు?

**టీఎస్ఎస్‌యూఎస్ నేత తోకల వేణు**

**మొగుళ్లపల్లి, మార్చి09, ప్రభాత వార్త:**



రాష్ట్రంలోని విద్యాశాఖ పరిధిలో గత 19 సంవత్సరాలుగా వివిధ హోదాల్లో విధులు నిర్వర్తిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు అన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాటంలో భాగంగా యుటిఎఫ్ (ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం భోజన విరామ సమయంలో మండల కేంద్రంలోని ఎమ్మార్సీ (మండల విద్యా వనరుల కేంద్రం) కార్యాలయం ఆవరణలో సమగ్ర శిక్ష ఉద్యోగులు, యుటిఎఫ్ నాయకులు నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వం స్పందించి, సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టి ఎస్ ఎస్ యు ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు మాట్లాడుతూ... ఉద్యోగులకు చెల్లించవలసిన 29 రోజుల సమ్మె కాలపు వేతనం వెంటనే చెల్లించాలని, క్రమబద్ధీకరించే లోపు పే స్కేలు తో ఆయా పోస్టుల ప్రకారం వేతనం చెల్లించాలని, నగదు రహిత ఆరోగ్య కార్డులు అందించాలని, తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్పందించకుంటే యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన జిల్లా మరియు డివిజన్ స్థాయి నిరసన ప్రదర్శనలు, 20వ తేదిన చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు బట్టల సదయ్య, ఆరెల్లి చంద్రమోళి, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

**భూపాలపల్లి, మార్చి 09, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బి మధుకర్ రెడ్డి సింగరేణి యాజమాన్యం కోరారు. సోమవారం భూపాలపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాలకు శాశ్వత భవనం ఏర్పాటు చేయడంతో పాటు, ఇతర సమస్యలను పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్ట్రక్చర్ కమిటీ మెంబర్లు బొడ్డు అశోక్, షేక్ హుస్సేన్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ రత్నం సమ్మిరెడ్డి, సెక్రటరీలు కుడుదుల శంకర్, రవి కిరణ్, కోరుట్ల నవీన్ కుమార్, అసిస్టెంట్ సెక్రటరీ కుడుదుల రాయమల్లు పాల్గొన్నారు.

## తపాలా శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**భూపాలపల్లి, మార్చి 09, ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తపాలా శాఖ భూపాలపల్లి సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఉప తపాల కార్యాలయంలో సబ్ పోస్ట్ మాస్టర్ రవి వర్మ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించగా భూపాలపల్లి సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తపాల శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎ శ్రీధర్ నరేష్ చారి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ గోగు లక్ష్మీ  ్మనారాయణ ఇతర తపాల ఉద్యోగులు పాల్గొన్నారు.



## గ్రామ వికాసమే లక్ష్యం

**పంచాయతీ రాజ్ చట్టంపై వార్డు సభ్యులకు అవగాహన**

**మొగుళ్లపల్లి, మార్చి09, ప్రభాత వార్త:**



మండల కేంద్రంలోని రైతు వేదిక నందు తేది 05.03.2026 నుండి 09.03.2026 వరకు నిర్వహించిన నూతనంగా ఎన్నికైన యెక్క ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మండల 12 గ్రామ పంచాయతీలకు పరిధిలోని 106 మంది వార్డ్ సభ్యులు, ఈ శిక్షణలో ఉత్సాహంగా పాల్గొని తమ బాధ్యతలపై స్పష్టమైన అవగాహన పొందారు.గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వ పథకాలను గ్రామ ప్రజలకు చేరవేయడం వంటి కీలక అంశాలపై సభ్యులకు సవివరంగా మార్గనిర్దేశం చేయబడింది. ముఖ్యంగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని నిబంధనలు, గ్రామపంచాయతీల అధికారాలు, వార్డ్ సభ్యుల పాత్ర, బాధ్యతలు, హక్కులు వంటి అంశాలపై సమగ్రంగా వివరణ ఇచ్చారు.అలాగే గ్రామపంచాయతీ నిధుల సక్రమ వినియోగం, బడ్జెట్ తయారీ విధానం, గ్రామసభల నిర్వహణ, తీర్మానాల రూపకల్పన, అభివృద్ధి పనుల ప్రాధాన్యత క్రమం నిర్ణయించడం వంటి అంశాలపై ప్రాక్టికల్ ఉదాహరణలతో శిక్షణ అందించారు. గ్రామసభలు ప్రజాస్వామ్యానికి పునాది అన్న దృష్టితో, గ్రామస్థుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించారు. టిఓటి లుగా పాల్గొన్న డి నరేష్,డి.శరత్ చంద్ర,వి.దేవేందర్,శ్రీకాంత్ సులభంగా అర్థమయ్యే విధంగా వివరించి, సందేహాలను నివృత్తి చేశారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

**నేరెళ్ల ఓం నారాయణ గౌడ్**

**టేకుమట్ల మార్చి 9 ప్రభాతవార్త:**



భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆ గ్రామస్తుడు నేరెలా ఓం నారాయణ గౌడ్ 12 మంది విద్యార్థులకు సోమవారం పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో భయం లేకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్, రవీందర్, నాగరాజు, రాజు భుజేంద్ర చారి, సుధాకర్ శ్రీధర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**చిట్యాల, మార్చి 9 ప్రభాతవార్త :**



టేకుమట్ల మండలం నుండి అక్రమంగా ర్యాలీలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ భాస్కర్ల రాజు సమాచారం మేరకు సోమవారం పట్టుకున్నట్లు చెప్పారు. టేకుమట్ల కు చెందిన కక్కర్ల సంపత్, తన డ్రైవర్ చుక్క రాజు సహకారముతో పరకాల పట్టణ సమీప గ్రామాల నుండి రేషన్ బియ్యాన్ని అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి మహారాష్ట్ర లో అధిక ధరకు అమ్మేందుకు తరలిస్తుండగా మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు వద్ద వాహనాన్ని పట్టుకున్నట్లు పేర్కొన్నారు. 35 సంచుల్లో, 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ నేషనల్ అవార్డుకు ఎంపిక

**భూపాలపల్లి, మార్చి 09, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ శ్రీ కొండా లక్ష ్మణ్ బాపూజీ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. బహుజన సాహిత్య అకాడమీ జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ కుమారస్వామి ఆధ్వర్యంలో నేషనల్ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా శ్రీ కొండ లక్ష ్మణ్ బాపూజీ నేషనల్ అవార్డు ఈ నెల 15 తారీకున తిరుపతిలోని జి ఎస్ కే ఆర్ భవన్ లో ప్రధానం చేయనున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన రాజేంద్రప్రసాద్ జిల్లాలోని పద్మశాలిల ఐక్యత కోసం గ్రామ స్తాయి నుండి మండల స్థాయి, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పద్మశాలి సంఘముల బలోపేతం కోసం పని చేశారు. జిల్లాలోని అన్ని మండలాల్లో కమిటీ లు వేసి సంఘాలను ఏర్పాటుచేయటం జరిగింది. భూపాలపల్లి పట్టణం మరియు మండలంలోని పలు గ్రామాలలో పద్మశాలి పరపతి సంఘాలను స్వయంగా ఏర్పాటు చేయగా ప్రస్తుతం కొనసాగుతున్నాయి. పరపతి సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా సైతం కొనసాగుతున్నారు. పద్మశాలి కులానికి చెందిన 10, ఇంటర్, డిగ్రీ , ఎంసెట్ , ఐఐటి తదితర పరీక్షల్లో ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను ప్రతిభా పురస్కార్ పేరుతో సన్మానించడం జరిగింది. ఆదే గాక పద్మశాలిలు రాజకీయంగా ఎదగటంతో పాటు ఐక్యతలో భాగంగా మండల, జిల్లా స్థాయిలో ప్రతి సంవత్సరం క్యాలెండర్లను తయారు చేసి పద్మశాలి కులస్తులకు పంచడం జరుగుతున్నది. జిల్లాల్లో సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా ఎన్నికైన పద్మశాలిలను తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. భూపాలపల్లి మంజూర్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదురుగా మాజీ స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు శ్రీ కొండ లక్ష ్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయటం కోసం విశేషంగా కృషి చేశారు. జిల్లాలోని పద్మశాలిలా సంఘాల సమస్యలు ఎక్కడున్నా అక్కడికి వెళ్లి అవి పరిష్కరించే విధంగా సంఘానికి, సంఘం సభ్యులకు ఎనలేని సేవలు అందించారు వారి సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ఈ అవార్డును తిరుపతిలో ప్రధానం చేయనున్నారు. భూపాలపల్లి జిల్లాలోని పద్మశాలి సంఘాల నాయకులు జిల్లా ప్రజలు రాజేంద్రప్రసాద్ కు శ్రీ కొండ లక్ష ్మణ్ బాపూజీ నేషనల్ అవార్డ్ రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లపథకంపై వీడియోకాన్ఫరెన్స్

**-జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటిల పరిధిలలో ఇప్పటికే మంజూరైన 10181 ఇందిరమ్మ ఇళ్ల పథకంపై సోమవారం జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ జిల్లాలోని అన్ని మండలాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందరిమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబందనల మేరకు ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇళ్లు మంజూరు చేసి గృహాల నిర్మాణాలు పూర్తి అయ్యేలా చూడాలన్నారు.



99రరోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా లక్ష్యం 3682 కాగా మార్చి చివరి వరకు 2వేల గృహాలు, మే చివరి వరకు 1682గృహాల ప్రవేశాలకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఈ నెల 14 నుండి ఏప్రిల్ 16వరకు జరుగబోయే పదొవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్భందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఉపాద్యాయులు విదుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సబ్జెక్టుల వారిగా ప్రధాన కార్యాలయంలో కోఆర్డినేటర్లను నియమించి ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అధనపు కలెక్టర్ లెనిన్వత్సల్టొప్పో, జిల్లా అధికారులు హన్మ నాయక్, రాజయ్య, రాజేశ్వర్, శ్రీరాములు, సుధాకర్, పూర్ణచందర్, సంతోష్, ఆయా మండలాల ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## 8నుండి14వరకు ప్రపంచ గ్లాకోమ వారోత్సవాలు

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్**

**మహబూబాబాద్ అగ్రికల్చర్,మార్చి9,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాలో ఈ నెల 8నుండి 14వరకు ప్రపంచ గ్లాకోమ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ పెర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ దేశంలో 1.5మిలియన్ల అందులు ఉండగా అందులో 6శాతం గ్లాకోమ వ్యాది వలన దృష్టి సంబందిత వ్యాదులతో ఇబ్బందులు పడుతున్నారని ఇందులో 2శాతం మంది పూర్తిగా అంధత్వానికి గురవుతున్నారని అన్నారు. కంటిలోని నల్లగుడ్డు వికృతంగా మారి తద్వారా బయటకు వెళ్లే ద్రవాలు కంటిలోనే ఉండిపోయే చర్యను గ్లాకోమ అంటారని పెర్కొన్నారు. 40సంవత్సరాల పైబడిన వారందరు ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి వైద్యునిచే పరీక్ష చేయించుకోవాలన్నారు. కంటి ఇంట్రోక్యులర్ ప్రెషర్ సాధారణం కంటే ఎక్కువ ఉంటే మసక వెలుతురులో వస్తువులను గుర్తించడం ఆలస్యం అవడం, వెలుతురు చుట్టూ రంగుల వలయాలు కనపడటం వంటి లక్షణం కలిగి ఉన్నవారు, డయాబెటిస్ కలిగిన వారు గ్లాకోమ నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఆప్తాల్మిక్ అధికారులు ఉన్నటువంటి క్లస్టర్ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో నేత్ర వైద్య సేవలు, సలహాలు లభిస్తాయని పెర్కొన్నారు.

## భార్య సర్పంచ్.. భర్త పెత్తనం

**-వి ఎస్ లక్ష్మిపురం సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి**

**-వార్డు సభ్యులు పిర్యాదు**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాలోని వి.ఎస్ లక్ష్మిపురం గ్రామంలో ఇటీవల గెలిచిన సర్పంచ్, ఆమె భర్త ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఎవరు లేని సమయంలో ఏకగ్రీవ తీర్మాణాలు చేసుకుంటూ గ్రామాన్ని అప్రతిష్టపాలు చేస్తున్నారని తక్షణమే సర్పంచ్, ఆమె భర్తపై చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికిచెందిన నాల్గవ వార్డు సభ్యుడు పుణ్యపుర్తి మహేష్, ఏడవ వార్డు సభ్యులు బొందకొల లావణ్య, మూడవ వార్డు సభ్యులు గుండెబోయిన గౌతిమిలు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా సోమవారం సబందిత పిర్యాదును కలెక్టరేట్‌లోని ప్రజావాణిలో కలెక్టర్‌కు పిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల 7న రాత్రి 9గంటల సమయంలో గ్రామ సర్పంచ్ మీసాల నిర్మల, ఆమె భర్త వెంకన్నలు పంచాయతీ కార్యాలయంలో కూర్చొని ఏదో విషయంపై ఏకగ్రీవ తీర్మాణం చేస్తున్నారన్న విషయం తెలుసుకొని అక్కడకు వెళ్లి వారిని ప్రశ్నించగా వారు తమ ఇష్టానురీతిలో అసభ్య పదజాలం ఉపయోగించి దురుసుగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. మీపై అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపిస్తామని బెదిరించాడన్నారు. సర్పంచ్, వారి అనుచరులతో మాకు ప్రాణభయం ఉందని వారి బారి నుండి తమను రక్షించాలని ఈ సందర్భంగా కలెక్టర్‌ను వేడుకున్నారు.

## బలపాల ఆరోగ్య కేంద్రంలో మహిళా దినోత్సవం

**మహబూబాబాద్/కురవి,మార్చి9,ప్రభాతవార్త:**



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కురవి మండలం బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వమించారు. డాక్టర్ కరుణాకర్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులను శాలువాతో సత్కరించారు. అనంతరం వారు చేస్తున్న సేవలను కొనియాడారు. స్త్రీ లేనిదే ప్రపంచం లేదని, నేడు అన్ని రంగాల్లో మహిళలు ముందుండి సమాజాన్ని నడిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపియం ఎల్లయ్య, సూపర్‌వైజర్ కృష్ణకుమార్, చందు, డాక్టర్ స్రవంతి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఎండిన పంటల పరిశీలన

**బయ్యారం,మార్చి9,ప్రభాతవార్త:**

బయ్యారం మండలంలోని ఇర్సులాపురం ఆయకట్టుకు రబీ పంట సాగుకు నీరు అందించే విధంగా ఇరిగేషన్ అధికారులు అంకమ్మ బుర్ర వరకు సాగుచేసే విధంగా ఇరిగేషన్ అధికారులు ప్రణాళికలు చేసి నీటి విడుదల చేపట్టారు. ఇర్సులాపురంలోని రైతులు ఇటీవల ఆవేదన వ్యక్తం చేయగా వర్త కథనాలకు స్పందించిన ఇరిగేషన్ అధికారులు చౌటుగడ్డ ఈసం లక్ష్మయ్య బుర్ర వరకు రబీ పంటకు నీరు జాప్యంతో ఎండిపోయిన వరి పొలాలను ఇరిగేషన్ డిఈ నాగార్జునసాగర్, మండల వ్యవసాయ అధికారి రాజు, ఏఈ పృద్వి, అఖిల సందర్శించారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ బయ్యారం పెద్దచెరువులో 11అడుగుల వరకు నీరు నిల్వ ఉందని 1500ఏకరాలకు నీరు సమృద్ధిగా అందుతుందని విడుతల వారిగా కాలువకు అడ్డుకట్టలు వేస్తూ నీటిని జాగ్రత్తగా రైతులు వినియోగించుకొని పంటలు పండించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు నాగరాజు, ఫయాజ్, లష్కర్‌లు పాల్గొన్నారు.



**మహబూబాబాద్ వార్త**

మహబూబాబాద్, తొర్రూరు

## జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌లో సత్తాచాటిన ప్రీతిక

**గార్ల,మార్చి9,ప్రభాతవార్త:**



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పదొవ తరగతి విద్యార్థులకు నిర్వహించే మండల, జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌లో భాగంగా జిల్లాకేంద్రంలోని గాయత్రి జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్‌లో గార్ల మండలకేంద్రానికి చెందిన విశ్వశాంతి విద్యాలయంలో పదొవ తరగతి చదువుతున్న విద్యార్థిని తోకల ప్రీతిక అత్యంత ప్రతిభ కనబర్చి ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, ప్రిన్సిపల్ పసుపులేటి రమేష్‌లు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం విద్యాలయంలో పిల్లలకు స్వీట్లు పంపిణి చేశారు.

## మడిపెద్ది రామచంద్రు ఆశయాలను కొనసాగిస్తాం

**బయ్యారం,మార్చి9,ప్రభాతవార్త:**



మడిపెద్ది రామచంద్రు ఆశయాలను కొనసాగిస్తామని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు హలావత్ లింగ్యానాయక్‌లు అన్నారు. సోమవారం మండలంలోని లక్ష్మినర్సింహపురం గ్రామ కమిటీ సీనియర్ నాయకులు మడిపెద్ది రామచంద్రు సంతాప సభ మండల కమిటీ సభ్యులు మెంగు భగవాన్ అధ్యక్షతన జరుగగా వారు మాట్లాడుతూ రామచంద్రు చిన్నతనం నుండి పెదరైతుగా, హమాలి కార్మికునిగా జీవిస్తూ 1990లో సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసి పార్టీలో చేరి ఈ ప్రాంతంలో పేద ప్రజల పక్షాన అనేక పోరాటాలను నిర్వహించాడన్నారు. రామచంద్రు ఆశయం మేరకు నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలని పిలుపునిచ్చారు. ఈ సంతాప సభలో ప్రసాద్, మురళి, హనుమ, మహ్మద్, లింగమూర్తి, వెంకన్న, రంగయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అనంతాద్రి ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**మహబూబాబాద్ టౌన్,మార్చి9,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని అనంతాద్రి జగన్నాధ వేంకటేశ్వర స్వామి ఏకవింశతి 21వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు 108కలశములతో స్వామివారికి అభిషేకం చేశారు. ఆద్మాత్మికవేత్త శ్రీరామ చాలీస్ రచయిత, భక్తి టీవి ప్రవచకులు సౌమిత్రి వేణుగోపాలచార్యులచే ప్రవచన కార్యక్రమాలు నిర్వహించారు. ఈమేరకు ఆలయ ట్రస్టీ చైర్మన్ రామచంద్రారెడ్డి, ట్రస్ట్ సభ్యులు నాయిని ప్రభాకర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి చక్రధాచార్యుల ఆధ్వర్యంలో గొడవర్తి శ్రవణ్ కుమారా చార్యుల నిర్వహణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజారులు హేమంత్, సంతోష్, గౌతమ్, విజయకుమాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళికతో అభివృద్ధి : ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

## ఇందిరమ్మ ఇండ్లు, తాగునీటి పై సమీక్ష

**నెల్లికుదురు, మార్చి 9, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో సుపరిపాలన కోసం కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో రాష్ట్రంలో నియోజకవర్గంలో వార్డుల వార్డుల నుండి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశలో మార్చ్ 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నూతన సర్పంచులకు వివిధ శాఖల అధికారులకు, పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశం స్థానిక ఎంపీడీవో కుమార్ అధ్యక్షతన నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. ఆయా గ్రామాల లో ఇందిరమ్మ ఇండ్ల లబ్దాలు ప్రతి ఒక్కరూ ఇండ్ల నిర్మాణం చేపట్టుకునేలా పంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలన్నారు, వివిధ కారణాలతో పిల్ల నిర్మాణం చేపట్టుకోలేని వారిని గుర్తించి వద్దనుండి సన్మానం చేపట్టుకోలేమని అంగీకాల పత్రం తీసుకొని, అదే గ్రామంలో మరొకరికి ఇండ్లను కేటాయింపులను మార్చి 31లోపు ఈ ప్రక్రియ అంతా పూర్తి కావాలని దీనికి బాధ్యత బాధ్యులు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు అని స్పష్టం చేశారు. వచ్చేది వేసవికాలం అయినందున గ్రామాల్లో మంచినీటి సమస్యలను గుర్తించి ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని కార్యదర్శులను ఆదేశించారు. కొన్ని గ్రామాలకు చెందిన సర్పంచులు సొంతమ గ్రామ సమస్యలను సమీక్ష దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే స్పందిస్తూ సమావేశంలో ఉన్న ఆయా శాఖల అధికారులను పనులను పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. ఆర్టీసీ బస్టాండ్ లో మరుగుదొడ్ల ముద్రశాలను నిర్మాణం చేపట్టి ఉన్నప్పటికీ, వాటిలో నీటి సౌకర్యం లేకపోవడంతో నిరు ఉపయోగంగా ఉండడం వల్ల ప్రయ యాణికులకు ఇబ్బంది కలుగుతుందని, ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి నిలుకూరు సర్పంచ్ పులి వెంకన్న తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మురళి నాయక్ సంబంధిత ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్యను అతి తొందరలో పరిష్కరించాలని సూచించడంతోపాటు ఎంపీడీవో కుమార్ కు, స్థానిక సర్పంచ్ పులి వెంకన్నకు బాధ్యతలు తీసుకొని సమస్య లేకుండా చూసుకోండని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్, చందా నరేష్, ఎంపీ వో పద్మ, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. యాణికులకు ఇబ్బంది కలుగుతుందని, ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి నిలుకూరు సర్పంచ్ పులి వెంకన్న తీసుకురాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే మురళి నాయక్ సంబంధిత ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సమస్యను అతి తొందరలో పరిష్కరించాలని సూచించడంతోపాటు ఎంపీడీవో కుమార్ కు, స్థానిక సర్పంచ్ పులి వెంకన్నకు బాధ్యతలు తీసుకొని సమస్య లేకుండా చూసుకోండని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్, చందా నరేష్, ఎంపీ వో పద్మ, డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





## విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి....

### అమ్మాపురంలో ఎస్సీ హాస్టల్ ఏర్పాటు చేస్తాం...

### ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

**తొర్రూరు మార్చి 9 ప్రభాతవార్త**

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని దుబ్బ తండా పంచాయతీ పరిధిలోని భీముడు తండాలో దాత సహాయంతో రూ.20 లక్షలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన, అమ్మాపురంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేపట్టి ప్రభుత్వ పాఠశాలలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అమ్మపురం గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువలు ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ సునీత వీరారెడ్డి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచ్లు ముద్దం సునీత వీరారెడ్డి, ధరావత్ విజయ లింబ, సీనియర్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు, గంజి విజయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసి డైరెక్టర్ కందడి అచ్చిరెడ్డి, నాయకులు విక్రమ్ రెడ్డి, మహబూబ్ రెడ్డి, చెవిటి సధాకర్, సురేందర్ రాజు, జగన్, అరవింద్ సురేష్, అశోక్, నవీన్ పాల్గొన్నారు.



## పాత తండాలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

**ఇనుగుర్తి, మార్చి 9, ప్రభాతవార్త:**

ఇనుగుర్తి మండలం పరిధిలోని పాత తండా గ్రామంలో సోమవారం నాడు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ ముఖ్య అతిథిగా విచ్చేసి, పూజా కార్యక్రమాలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డు పనులను లాంఛనంగా ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మరియు ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పాత తండా గ్రామ సర్పంచ్ ఇస్లావత్ నరేష్, ఉప సర్పంచ్ నరేష్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ బాలు నాయక్, వార్డ్ మెంబర్లు శ్రీధర్, రాజు, లచ్చిరాం, బానోత్ వీరు, తిరుమల్, రామకోటి లతో పాటు పలువురు పార్టీ ముఖ్య నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు

**ఇనుగుర్తి, మార్చి 9, ప్రభాతవార్త:**

మండలంలోని తారాసింగ్ తండా గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భుక్య మురళి నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు డాక్టర్ భుక్య ఉమా పాల్గొని సందడి చేశారు. సోమవారం నాడు తారాసింగ్ తండాకు చెందిన శ్రవణ్, శిలాజల వివాహ మహోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కుటుంబ సభ్యులతో ముచ్చటించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, సర్పంచ్ నూనావత్ భద్రూ, నాయకులు నూనావత్ శ్రీనివాస్, సట్ల శ్రీనివాస్ తదితరులతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.






## మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**ఇనుగుర్తి, మార్చి 9, ప్రభాతవార్త:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం నాడు నిర్వహించిన ఖిమెగా హెల్త్ క్యాంప్ఖి విజయవంతమైంది. మంజల పరిధిలోని గ్రామాల ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ప్రజల నుంచి



విశేష స్పందన లభించింది. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ నేతృత్వంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ వైద్య శిబిరం కొనసాగింది. సుమారు 269 మందికి పైగా రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చిన్నపిల్లల, ఎముకల, కంటి, దంత, స్త్రీప్రసూతి, జనరల్ మెడిసిన్ తదితర ఆరు విభాగాలకు చెందిన స్పెషలిస్ట్ వైద్యులు రోగులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా మాతా శిశు సంరక్షణ, కిషోర బాలికలు, వృద్ధుల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ.. “ప్రజల ఆరోగ్యమే మా ప్రథమ ప్రాధాన్యత. ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుండి ఇంతటి భారీ స్పందన రావడం చాలా సంతోషంగా ఉంది“ అని హర్షం వ్యక్తం చేశారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విజయవంతం చేయడంలో గ్రామ సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, ఎంపీడీవో పార్థసారథి, పంచాయితీ కార్యదర్శి లక్ష్మ కాంత్, హెచ్ఈఓ సుదర్శన్ కీలక పాత్ర పోషించినట్లు తెలిపారు.. స్పెషలిస్ట్ వైద్యులు డా,, దీప్తి, డా,, శ్రీనాథ్, డా,, నవీన, డా,, శ్రీకాంత్, డా,, వసుమతి, డా,, నితిన్ లతో పాటు ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు, రాజకీయ, సామాజిక నాయకులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి....

### మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్

**తొర్రూరు మార్చి 09 ప్రభాతవార్త**

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తోరూరు మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్ అన్నారు. ఐఎల్ఎస్ఐ రాధిక రాకేష్ ట్యూషన్‌లో ఆదివారం రాత్రి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్యూషన్ నిర్వాహకురాలు రాధిక రాకేష్ ఎనమాల తో కలిసి విద్యార్థుల మాతృమూర్తులను ఘనంగా సన్మానించారు. అనంతరం రజిని రాజశేఖర్ మాట్లాడుతూ పాఠశాల ముగిసిన అనంతరం ట్యూషన్ సెంటర్లలో విద్యనభ్యసించి అభివృద్ధి చెందాలని కోరారు. విద్యార్థుల ఉన్నతికి ట్యూషన్ సెంటర్లు ఎంతగానో తోడ్పడుతాయని తెలిపారు. పిల్లలు క్రమశిక్షణతో పాటు ఆటపాటల ద్వారా మంచి గ్రామర్ నైపుణ్యాలు, మంచి విలువలు నేర్చుకుంటూ భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉష చౌదరి, సరోజన ,రంగు, శ్రీదేవి , స్పందన, స్వాతి, కమల, మంగు, హేమ, సంగీత, బబ్రీదేవి, దాడిని విద్యార్థునీలు ఆయుష్మతి టి.ఆద్య వైష్ణవి, సహస్ర, వి.ఆద్య,ఆయుక్తశ్రీ, కవిత శశిరా, తరుణి హరిని, రజాల్, శివాని, జోష్నా పాల్గొన్నారు.



# శవాలు కన్నీరు పెడుతున్నాయి!

## నిర్లక్ష్యపు నీడన పోస్టుమార్టం గది
## కరెంటు లేదు..ఫ్రీజర్ లేదు
## కుంగిపోతున్న ఫ్లోరింగ్

గూడూరు, మార్చి 9, ప్రభాతవార్త

మూడు మండలాలకు ఒకే దిక్కుగా ఉన్న పోస్టుమార్టం గది యేళ్ల తరబడిగా నిర్లక్ష్యానికి గురువుతున్నది. పట్టించుకునే వారు లేక ఇక్కడ దానిని నిర్మించిన నాటి నుండి కనీస సౌకర్యాలు లేకుండా పడి ఉంటున్నది. శవాలకు సైతం కన్నీరు తెప్పించే విధంగా ఉన్న పోస్టుమార్టం గది దుస్థితిని దారిలో పెట్టే పరిస్థితి లేకుండా ఉంది. అక్కడ ఎదురయ్యే ఇబ్బందులు స్వయంగా అనుభవిస్తున్న వారిని ఎప్పటికప్పుడు నిట్టూర్పులకు గురి చేస్తున్నది. మార్చురి గదికి వచ్చే మృతదేహాలకు పోస్టుమార్టం చేసే సిబ్బంది, అక్కడ వెన్నంటి ఉండే పోలీసులు, ఆ శవాలకు సంబంధించిన వ్యక్తులు సౌకర్యాలకు దూరంగా ఉన్న పోస్టుమార్టం గది వద్ద ఇబ్బందులు పడక తప్పడం లేదు. ఒకప్పుడు గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసు కేసులకు సంబంధించిన మృతదేహాలకు పోస్టుమార్టం చేయించాలంటే 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న నర్సంపేటకు వ్యయప్రయాసలకోర్చి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. అయితే సర్కిల్ కేంద్రంగా ఉన్న గూడూరులోనే ఒక పోస్టుమార్టం గది నిర్మించాలని మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో పదిహేనేళ్ల క్రితం స్థానిక పాకాలవాగు ఒడ్డున హిందూ స్మశాన వాటిక సమీపంలో పోస్టుమార్టం గది నిర్మించి ప్రారంభించారు. ప్రస్తుతం గూడూరు పోలీస్ సర్కిల్‌లోని గూడూరు, కొత్తగూడ, గంగారం పోలీస్‌స్టేషన్ల పరిధిలో అనుమానాస్పద మృతులు, ఆత్మహత్యలు, హత్యల కేసులకు సంబంధించి మృతదేహాలను ఇక్కడి మార్చురికే తరలించి పోస్టుమార్టం నిర్వహిస్తారు. అయితే ఈ పోస్టుమార్టం గది నిర్మించిన నాటి నుండి ఇప్పటి వరకు దీనికి విద్యుత్ సౌకర్యం కల్పించే దిశగా అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు పట్టింపు లేని ధోరణితో వ్యవహరిస్తున్న తీరు వల్ల రాత్రి వేళల్లో పోస్టుమార్టం గదితో పాటు ఆ ప్రాంగణమంతా అంధకారంలో మగ్గుతున్నది. సూర్యాస్తమయం తర్వాత ఏవైనా మృతదేహాలను పోస్టుమార్టం గదికి తరలించాలంటే సంబంధీకుల కష్టాలు అంతాఇంతా కాదు. ఐదేళ్ల క్రింద ఒక ఎంపి ఆధ్వర్యంలో పోస్టుమార్టం గదికి సమీపంలో ఒక సోలార్ లైట్ ఏర్పాటు చేసినప్పటికీ అది కొంతకాలమే పని చేసింది. ఇప్పుడు ఆ సోలార్ లైట్ కూడా వెలగకపోవడంతో పోస్టుమార్టం గది చీకట్లో మగ్గక తప్పడం లేదు. విద్యుత్ సౌకర్యం లేని కారణంగా మృతదేహాలు కుళ్లి పోకుండా భద్రపరచేందుకు అవసరమైన ఫ్రీజర్ కూడా పోస్టుమార్టం గదిలో అందుబాటులో లేకుండా పోయింది. పోస్టుమార్టం గది సమీపం నుండే విద్యుత్ లైన్లు ఉన్నప్పటికీ విద్యుత్ సౌకర్యాన్ని అందుబాటులోకి తేవడానికి సంవత్సరాలు కూడా సరిపోని పరిస్థితి విమర్శలకు దారి తీస్తున్నది. విద్యుత్ కనెక్షన్ కొరకు పెద్ద మొత్తంలో డిపాజిట్ చేయాలని విద్యుత్‌శాఖ వారు అడుగుతున్నట్లు తెలుస్తుండగా మానవీయ కోణంలో ఈ సమస్య పరిష్కారానికి చొరవ చూపేందుకు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కూడా ముందుకు రాకపోవడం దురదృష్టకరం. పోస్టుమార్టం గదిలో పాత స్ట్రెచర్ ఒకటి అందుబాటులో ఉండగా గది లోపల ఫ్లోరింగ్ కూడా కుంగిపోయి ఇబ్బంది కలుగుతున్నదని పోస్టుమార్టం నిర్వహించే వారు చెపుతున్నారు. అదేవిధంగా పక్కనే ఉన్న పాకాల వాగు నుండి సమీపంలోని పంట పొలాలకు సాగు నీరు తరలించేందుకు వేసుకున్న పైపులైన్లు పోస్టుమార్టం ప్రాంగణం నుండే ఉండడంతో అప్పుడప్పుడు పైపుల లీకేజీ వల్ల ప్రాంగణమంతా నీటితో నిండిపోయి బురదమయంగా మారుతున్నదని, అప్పుడు కూడా తమకు అవస్థలు తప్పడం లేదని కూడా చెపుతున్నారు. ఇలా పలు సమస్యల మధ్య నిర్లక్ష్యపు నీడలో మగ్గుతున్న పోస్టుమార్టం గదిని పునరుద్ధరించే దిశగా ఏ అయ్య మనసు కరిగి ముందుకోస్తాడోనని ఎదురు చూడడం తప్ప ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ప్రజలు ఉన్నారు. ఇప్పటికైనా పోస్టుమార్టం గదికి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేసి లైట్లు అమర్చాలని, ఒక ఫ్రీజర్ అందుబాటులోకి తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు మార్చి 09 ప్రభాతవార్త



అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సోమవరపు కుంట తండా సర్పంచ్ బానోత్ విద్యాసాగర్ అన్నారు. సోమవారం అంగన్వాడి కేంద్రంలో వీహెచ్ఎన్ డి సమావేశం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు బాల అమృతం, గుడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లా డుతూ అంగన్వాడి కేంద్రాలలో ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాలను తీసుకోవాలని, అంగన్వాడి సెంటర్లను చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రజిని అంగన్వాడీ టీచర్ చంద్రకళ, సీత, స్థానికులు బుజ్జి, సుగుణ, కళ్యాణి, కమలమ్మ, బేబీ, స్వప్న, కవిత, మసూరి, ఉమా, మంగమ్మ, శాంతి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట,మార్చి09 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంకపెల్లి నరసింహారెడ్డి,ప్రముఖ వ్యాపారి ఇట్టి నరేందర్ రెడ్డి లు ఇటీవల కాలంలో అనారోగ్యంతో ఉండగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సందర్భంగా విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ వారి ఇంటికి వచ్చి పరామర్శించారు.అనంతరం మండలంలోని బొజ్జన్నపేట భీమ్లా తండాకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్త భానోత్ హథీరాం మంజుల కుమారుడు ప్రవీణ్,మైబు దంపతుల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఆయన వెంట మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు మైదం దేవేందర్,ఉగ్గంపల్లి సర్పంచ్ ఆయుబ్ పాషా,సీనియర్ నాయకులు నెలకుర్తి సత్తిరెడ్డి,నర్సింహులపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కొండబత్తిని జగదీశ్వర్,శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ బొల్లం రమేష్ బాబు,మాజీ ఉప సర్పంచ్ కర్ల నాగన్న,మాజీ వార్డు సభ్యులు నకరికంటి శివప్రసాద్,ఎండి మదార్,పటేల్ రామన్న,బారి లింగన్న యాదవ్,బొజ్జన్నపేట బిఆర్ఎస్ కార్యకర్తలు భానోత్ విజయ,వీరన్న తదితరులు ఉన్నారు.



## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సెమినార్ హాల్ ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 9 ప్రభాతవార్త :

హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కొత్తగా పునరుద్ధరించిన సెమినార్ హాల్ను సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి ప్రారంభించారు. ఆధునిక సదుపాయాలతో పునరుద్ధరించిన ఈ సమావేశ హాల్ విద్యార్థులు, అధ్యాపకుల విద్యా కార్యక్రమాలు, సదస్సులు, శిక్షణా కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. .కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రేమాన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గూడూరు వార్త
గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## ఇంటికన్నె గ్రామంలో ఎన్ఎస్ఎస్ క్యాంప్ ప్రారంభం....

కేసముద్రం మార్చి 9 ప్రభాతవార్త......

కేసముద్రం గవర్నమెంట్.. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా .రాజు మండలంలోని ఇంటికన్నె గ్రామంలో ఏిళీళీ క్యాంప్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.రమేష్ నాయక్ గుగులోతు ఆధ్వర్యంలో ప్రారంభించడం




జరిగింది.ముఖ్యఅతిథిగా ఇంటికన్నె సర్పంచ్ భూక్యా మంగ్య నాయక్ , పంచాయతీ కార్యదర్శి సరిత వార్డ్ మెంబర్ నల్లమస సందీప్ యాకయ్య సార్, మల్లయ్య , కేసముద్రం డిగ్రీ కళాశాల లెక్చరర్లు ,నాన్ టీచింగ్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ రాజు మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి సేవ చేయాలని మరియు గ్రామ అభివృద్ధికి సహకరించాలని సూచించారు.ఏిళీళీ వాలంటీర్లు గ్రామంలో శుభ్రత కార్యక్రమం, చెట్లు నాటడం, మరియు అవగాహన ర్యాలీలు నిర్వహించారు.

## హెచ్‌పివి వ్యాక్సినేషన్ ప్రారంభం

గూడూరు, మార్చి 9, ప్రభాతవార్త

గూడూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రం(సిహెచ్‌సి)లో హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఇందుకొరకు కేటాయించిన వ్యాక్సినేషన్ గదిని స్థానిక సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. 14 సంవత్సరాలు నిండిన బాలికలకు గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ రాకుండా నివారించడానికి ఉపయోగపడే ఈ హెచ్‌పివి వ్యాక్సిన్‌ను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెస్తున్న



క్రమంలో మండల ప్రజల సౌకర్యం ధృష్ట్యా గూడూరు సిహెచ్‌సిలో కూడా వ్యాక్సినేషన్‌కు శ్రీకారం చుట్టారు. తొలిరోజు కొంతమంది బాలికలకు ఈ వ్యాక్సిన్ వేసారు. ఈ సందర్భంగా అయోధ్యాపురం పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ యమున మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్‌పై ఎవరికి కూడా ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు. పధ్నాలుగేళ్లు నిండిన ప్రతి బాలిక ఈ వ్యాక్సిన్ వేసుకోవాలని కోరారు. ఈ వ్యాక్సిన్ నిరంతరం అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ బి వీరన్న, డిఐఓ డాక్టర్ లక్ష్మీనారాయణ, సిహెచ్‌సి, పిహెచ్‌సిల సిబ్బంది పాల్గొన్నారు.

## ఏప్రిల్ 11 12న సవార్ లచ్చమ్మ ఉత్సవాలు

నరసింహులపేట మార్చి 9 ప్రభాతవార్త

ఏప్రిల్ 11వ తేదీన మండలంలోని జయపురం గ్రామంలో సవర్ లచ్చమ్మ తల్లి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని మాజీ సర్పంచ్ మందుల యాకన్న ఉపసర్పంచ్ చుక్క వేణు తెలిపారు ఈ సందర్భంగా సోమవారం మాట్లాడుతూ ఉత్సవాలు పురస్కరించుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి కావడం జరిగిందని ఇట్టి పండుగ కార్యక్రమానికి ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నిర్వాకులు మందుల వెంకన్న చుక్క మురళి మందుల వెంకన్న యాకూబ్ పరుశరాములు అశోక్ మధుసూదన్ సుధాకర్ నరేష్ బిక్షం ఎల్లయ్య రామ్మూర్తి వెంకట మల్లు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెరువులు, కుంటల సర్వే చేసి ఆక్రమణలు తొలగించాలి

**-సింగరేణి దత్తత వార్డుల్లో మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం మెరుగుపరచాలి...**

**-ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే గండ్ర ఆదేశాలు**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించి హద్దులు ఏర్పాటు చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఇరిగేషన్ అధికారులకు సూచించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య అధ్యక్షతన మున్సిపల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సింగరేణి దత్తత తీసుకున్న వార్డులల్లో సీఎస్ఆర్, డిఎం ఎఫ్టి నిధులతో విద్యుత్తు, మంచినీరు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగరేణి దత్తత కాలనీలలో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా జరగడం లేదని, సింగరేణి, మున్సిపాల్టీ మాది కాదంటే మాది కాదని పట్టించుకోకుండా వదిలేస్తున్నారని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. పారిశుద్యం, మంచినీటి సరఫరా అభివృద్ధి బాధ్యత సింగరేణి తీసుకోవాలని తెలిపారు. ఫారెస్ట్, సింగరేణి, రెవెన్యూ భూ సమస్య పరిష్కారానికి సంయుక్తంగా సర్వే నిర్వహించి ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ సమావేశానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఖచ్చితంగా హాజరు కావాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని మున్సిపాల్టీ పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. కొన్ని వార్డులలో మిషన్ భగీరథ వాటర్ పైపు లైన్ లీకేజీ, మరమ్మత్తులు చేయడం లేదని మరమ్మతులు నిర్వహించాలని తెలిపారు. చేతి పంపులు మరమ్మతులు నిర్వహించి మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్ద చెరువు బండ్ ను అభివృద్ధి చేయాలన్నారు. తుమ్మల చెరువును కోటి రూపాయలతో ఇప్పటికే అభివృద్ధి చేశామని, ఇంకా ఉన్న చెరువులను సింగరేణి అభివృద్ధి చేయాలని తెలిపారు. 19, 30 వార్డుల మధ్య ఉన్న పాత వాటర్ ట్యాంకును తొలగించాలని తెలిపారు. గత10 సంవత్సరాలు నుండి సింగరేణి వార్డులలో అభివృద్ధి నిర్వీర్యం అయిందని, గెలిచినా ఓడినా అభివృద్ధి జరగాలని అన్నారు. దేవాలయాలు రహదారుల అభివృద్ధికి సింగరేణి ఆటంకం కలిగించొద్దని తెలిపారు. మున్సిపాల్టీ పరిధిలోని అన్ని వార్డులలో హెచ్ పివి వ్యాక్సిన్ పంపిణీ జరుగుతుందని వసతి గృహాలు సంక్షేమ అధికారులు, విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు అవగహన కల్పించి వాక్సిన్ ఇప్పించాలని తెలిపారు. కోతుల సమస్య నివారణకు సింగరేణి, మున్సిపల్ సంయుక్తంగా యుద్ధ ప్రాతిపదికన కోతులు పట్టించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సింగరేణి ఉపరితల గని బ్లాస్టింగ్ వల్ల ఇళ్లు పగుళ్లు వస్తున్నాయని రక్షణ చర్యలు తీసుకోవాలని సింగరేణి అధికారులకు సూచించారు.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. కావాల్సిన నిధుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ఇచ్చిన రుణాలపై నివేదిక ఇవ్వాలని, అనర్హులకు ఇస్తే రికవరీ చేస్తామని తెలిపారు. వేసవిలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు చర్యలు తీసుకోవాలని ఇందుకోసం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహణకు ముందు అజెండా సభ్యులకు ముందుగానే ఇవ్వాలని, తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, అన్ని శాఖల జిల్లా అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ సమావేశాన్ని జయప్రదం చేయాలి

**-టిపీసీసీ ఎస్టీసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకట్‌నాయక్**

మహబూబాబాద్ అగ్రికల్చర్, మార్చి6, ప్రభాతవార్త:



హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో ఈ నెల 11న జరిగే రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, డిసిసి అధ్యక్షులు భూక్య ఉమల ఆదేశాల మేరకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైద్రాబాద్‌లో జరిగే సమావేశానికి టిపిసిసి ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ శంకర్‌నాయక్ ఎమ్మెల్సీ, టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి ఆదివాసి కాంగ్రెస్ వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్, రాష్ట్రంలోని ఆదివాసి కాంగ్రెస్ పార్టీ ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు హాజరవుతారని మహబూబాబాద్ జిల్లాలోని 18మండలాల ఆదివాసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మన్సిపాలిటీల పరిధిలోని ఆదివాసి కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు తప్పకుండా హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో శంకర్‌నాయక్, నారాయణ, రామునాయక్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం హామిలను అమలు చేయలి

మహబూబాబాద్ టౌన్, మార్చి9, ప్రభాతవార్త:



గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఇచ్చిన ఇచ్చిన హామిలను అమలు చేయాలని ఎమ్మార్పిఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య కోరారు. సోమవారం జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి 12లక్షల ఆర్థికసాయం అందించాలన్నారు. అర్హులైన దళిత కుటుంబాలకు మూడెకరాల సాగుభూమి కేటాయించాలన్నారు. ఎస్సీ కార్పోరేషన్ నిధులు కార్పోరేషన్ శాఖకు రూ.15వేల కోట్లు కేటాయించాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించి రూ.20వేల కనీస వేతనం ఇవ్వాలన్నారు. తోళ్ల పరిశ్రమలకు రూ.10వేల కోట్లు కేటాయించి చైర్మన్‌ను నియమించి తోళ్ల పరిశ్రమలు ఏర్పాటు చేసి మాదిగ యువతకు ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పులి శ్రీను, సి.హెచ్ రాధ, సుధ, భాస్కర్, శ్రీనివాస్, బాలకృష్ణ, నాగరాజు, తిరుపతి, ఉమ, మంగమ్మ, జయ, రజిత, అరుణ, జయరాజు, గంగా, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు ఆదేశాలు**

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,



విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామ శివారులోని ఎర్రి గట్టమ్మ వద్ద గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల !! కళాశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లోని విద్యార్థుల గదులు, స్టోర్ రూమ్, కిచెన్ షెడ్, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజన సదుపాయాలు, తరగతి గదుల నిర్వహణ, ఉపాధ్యాయుల పనితీరు వంటి అంశాలపై విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని గురుకుల పాఠశాల అధికారులను ఆదేశించారు. చదువుతో పాటు క్రీడలు, సామాజిక అంశాలపై కూడా విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని మోడల్ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు ప్రణాళిక ప్రకారం జరుగుతున్నాయా లేదా అనే అంశాలను మ్యాప్ ద్వారా పరిశీలించి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం, వసతి గృహ వార్డెన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు తక్షణ పరిష్కారం

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



ప్రజల సమస్యలు వేగంగా పరిష్కరించాలన్న ఉద్దేశ్యంతో ప్రజావాణి కార్యక్రమం సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు తదితరులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 49 దరఖాస్తులు అందగా వాటిలో.. భూ సమస్యలు: 17.. ఇందిరమ్మ ఇండ్లు: 03.. పెన్షన్: 15.. ఉద్యోగ కల్పన: 02.. ఇతర శాఖల సమస్యలు: 12జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి ద్వారా అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి, తక్షణమే సమస్యలను పరిష్కరించాలి అని ఆదేశించారు. నిరక్ష ్యం వహించకుండా ప్రతి దరఖాస్తును గౌరవిస్తూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాల వేలం

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ములుగు పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను నేడు (మార్చి 10) వేలం వేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ వేలం ములుగు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో నిర్వహించనున్నారు. వేలంలో పాల్గొనదలిచిన వారు అప్సెట్ ప్రైస్‌లో 50 శాతం ధరావత్తు చెల్లించి పాల్గొనాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. వేలంలో వాహనం పొందిన వారు అదే రోజు మిగిలిన మొత్తాన్ని చెల్లించి వాహనాన్ని తీసుకెళ్లాలని సూచించారు. స్క్రాప్ వాహనాలను కట్ చేసి మాత్రమే తీసుకెళ్లాల్సి ఉంటుందని, అలాగే వేలంలో వాహనం పొందిన వారు వర్తించే జీఎస్టీ ని చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించారు. ఈ వేలం ఉదయం 11 గంటలకు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, భూపాలపల్లి జిల్లా సమక్షంలో నిర్వహించబడుతుందని ములుగు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఐటీడీఏ ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

బయ్యారం,మార్చి9,ప్రభాతవార్త:



బయ్యారం మండలంలోని సింగారం గ్రామపంచాయతీలో ఐటీడీఏ ద్వారా బానోత్ జ్యోతికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సర్పంచ్ సపావత్ సరస్వతి రాందాస్‌నాయక్ సోమవారం శంకుస్థాపన చేశారు. పంచాయతీ కార్యదర్శి పావని, ఉపసర్పంచ్ చుంచు మమత సాయికిరణ్, వార్డు సభ్యులు అనిల్‌కుమార్, మనిషా, భద్రునాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు రవి, గ్రామకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవినాయక్, మహేష్‌నాయక్, వెంకటేష్‌నాయక్, సురేష్‌నాయక్, రాందాస్‌నాయక్, శ్రీను, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీక్లబ్ ఆధ్వర్యంలో శానిటరీ ప్యాడ్స్ పంపిణీ

మహబూబాబాద్ టౌన్,మార్చి9,ప్రభాతవార్త:



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఎస్‌బిఐ, యూనిఫైడ్ సంస్థ సౌజన్యంతో ప్రభుత్వ పాఠశాలలో రీయుసాబుల్ శానిటరీ ప్యాడ్స్‌ను ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనేక స్వచ్ఛంద సేవలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న రోటరీక్లబ్ బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి జీవితంలో ఉన్నతులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. రోటరీక్లబ్ బాధ్యులు, సభ్యులు, పోలీస్ అధికారులు, స్కూల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## శ్రీరాం యువసేన ఆధ్వర్యంలో చైర్మన్‌కు సన్మానం

మహబూబాబాద్ టౌన్,మార్చి9,ప్రభాతవార్త:

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని స్థానిక బిసి కాలనీలో శ్రీరాం యువసేన ఎలక్షన్ కన్వీనర్ సుధీర్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ జ్యోతి రమేష్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా 9వ వార్డు కౌన్సిలర్ సుధామోహన్‌ను శాలువాతో సత్కరించారు. మహబూబాబాద్ పట్టణ అభివృద్ధికి విశేష కృషిచేయాలని, రాష్ట్రంలో మహబూబాబాద్ మున్సిపాలిటిని అభివృద్ధిలో ముందువరుసలో ఉంచాలని చైర్మన్‌ను శ్రీరాం యువసేన కోరారు. ఈ కార్యక్రమంలో శంతన్ రామరాజు, జీవా, ప్రేమ్, సురేష్, ఖలీల్, అజర్, నరేష్, కిట్టు, మధు, రమేష్, బిసి కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా పోలీస్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ క్రైమ్,మార్చి9,ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకం అన్నారు. కుటుంబ బాధ్యతలను నిర్వహిసూనత సమాజంలో శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది ఎంతో కృషిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు భాస్కర్, నాగేశ్వర్ రావు, ఆర్.ఎస్.ఐలు మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతి వనాలకు పూర్వ వైభవం

### -గంగారంలో ముమ్మరంగా క్లీనింగ్ కార్యక్రమం

కాటారం, మార్చి 9, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గంగారం గ్రామ పంచాయతీలో పల్లె ప్రకృతి వనం క్లీనింగ్ కార్యక్రమం సోమవారం ఉత్సాహంగా జరిగింది. కాటారం మండలం గంగారం గ్రామంలోని ప్రకృతి వనం గత కొంతకాలంగా నిర్వహణ లేక పిచ్చి మొక్కలతో నిండిపోయింది. దీంతో గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు ఉపాధి హామీ కూలీలతో కలిసి వనంలోని పిచ్చి మొక్కలను తొలగించి, చెట్ల పొదలను శుభ్రం చేశారు. 99రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా పర్యావరణ పరిరక్షణ మరియు పారిశుద్ధ్య మెరుగుదలకు ప్రభుత్వం ప్రాధాన్యతినిస్తోంది. అందులో భాగంగానే ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలని అధికారులు నిర్ణయించారు. గ్రామ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించారు. గ్రామాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పల్లె ప్రకృతి వనం మళ్లీ ఆహ్లాదకరంగా మారుతుండడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ బండం శోభారాణి-రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పలిమెల ఇంచార్జ్ ఎంపీడీఓగా రవీంద్రనాథ్ బాధ్యతల స్వీకరణ

పలిమెల, మార్చి 9, ప్రభాతవార్త



పలిమెల ఇంచార్జ్ ఎంపీడీఓగా మహదేవపూర్ ఎంపీడీఓ ఏ.రవీంద్రానాథ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. పలిమెల ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న గ్రూప్-1 అధికారి సాయి పవన్ ప్రస్తుతం హైదరామాద్‌లోని టీజీఐఆర్‌డిలో నిర్వహిస్తున్న కంబైండ్ ఫౌండేషన్ కోర్స్ శిక్షణలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన రవీంద్రానాథ్ మాట్లాడుతూ.. మండలంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు సక్రమంగా సాగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇంచార్జ్ ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మెడికల్ బోర్డు ఖచ్చితంగా ఏర్పాటు చేస్తాం

### ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్

భూపాలపల్లి, మార్చి 09, ప్రభాతవార్త

సింగరేణిలో మెడికల్ బోర్డును కచ్చితంగా కొనసాగించుటకు కృషి చేస్తామని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనక్ ప్రసాద్ స్పష్టం చేశారు. భూపాలపల్లి యూనియన్ కార్యాలయంలో ఏరియా వైస్ ప్రెసిడెంట్ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కరుణాకర్, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కార్మికురాలను యూనియన్ పక్షాన సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐ ఎన్ టి యు సి కట్టుబడి ఉందని, మెడికల్ బోర్డు విషయంలో వస్తున్న వదంతులను కార్మికులు నమ్మవద్దని సూచించారు. గతంలో పనిచేసిన ఒక మెడికల్ అధికారిపై నమోదైన అవినీతి కేసుల కారణంగా మెడికల్ బోర్డు నిర్వహణలో కొంత జాప్యం జరిగిందని తెలిపారు. అయితే త్వరలోనే మెడికల్ బోర్డును పునఃప్రారంభించి క్రమం తప్పకుండా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం, పర్క్స్‌పై ఆదాయపన్ను మాఫీ, కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు, మెడికల్ బోర్డు పునరుద్ధరణ వంటి కీలక అంశాలు ఐ ఎన్ టి యు సి ద్వారానే సాధ్యమవుతాయని అన్నారు. జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి నాయకత్వంలో ఈ అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, వాటి అమలుకు కృషి కొనసాగుతోందని తెలిపారు.గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు గడిచినా కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా ఏ ఐ టి యు సి రాజకీయ ప్రయోజనాలకే పని చేస్తోందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో అక్రమ పొత్తులు పెట్టుకోవడం, స్ట్రక్చర్ మీటింగ్‌ను బహిష్కరించడం సిగ్గుచేటని అన్నారు. అనంతరం ప్రాతినిధ్య సంఘంగా ఐఎన్టియుసి చొరవతో మళ్లీ సమావేశం ఏర్పాటు చేయించామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సహకారం పొందుతూ అదే పార్టీని విమర్శించడం తగదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి లతో చర్చించి సింగరేణి కార్మికుల సంక్షేమానికి పలు నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు.ఉద్యోగాల వయోపరిమితిని 35 నుండి 40 సంవత్సరాలకు పెంపు,కాంట్రాక్టు కార్మికులకు బోనస్,రూ.1 కోటి ప్రమాద బీమా,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వంటి ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్లు గుర్తు చేశారు.అలాగే కార్మికుల సొంత ఇంటి పథకం, పర్క్స్‌పై ఆదాయపన్ను మాఫీ వంటి ఎన్నికల హామీల అమలుపై మంత్రులతో విస్తృతంగా చర్చించామని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా త్వరితగతిన పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. గత పదేళ్లుగా సింగరేణిని దోచుకున్న టిఆర్ఎస్ టీబీజీకేఎస్ నాయకత్వాన్ని కార్మికులు తిరస్కరిస్తున్నారని పేర్కొంటూ, రాబోయే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంధ ఐ ఎన్ టి యు సి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కార్మికులను కోరారు. ఈ సమావేశంలో సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహ రెడ్డి, సమ్మయ్య, జెట్టి శంకర్ రావు, జనరల్ సెక్రటరీలు వికాస్ కుమార్ యాదవ్, పశునుటి రాజేందర్, వైస్ ప్రెసిడెంట్లు జోగా బుచ్చయ్య, అందే రఘుపతి రెడ్డి, సెంట్రల్ నాయకులు తిరుపతి రాజు, గరిగే స్వామి, బొడ్డు అశోక్, మహిళా ప్రెసిడెంట్ శేషా రత్నం, షేక్ హుస్సేన్, రత్నం సమ్మి రెడ్డి, రమేష్, యూత్ ప్రెసిడెంట్ రాజు, కాంట్రాక్టు కార్మికుల సంఘం అధ్యక్షుడు చంటి, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి గడిపే చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

**మెడికల్ బోర్డుపై నిరసన వెలువ**

సింగరేణిలో గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన మెడికల్ బోర్డును తక్షణమే కొనసాగించాలని కోరుతూ ఐ ఎన్ టి సి నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తూ డిమాండ్ చేశారు. ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతున్న క్రమంలో జనరల్ బాడీ సమావేశానికి హాజరైన కొంతమంది ఆగ్రహం వ్యక్తం చేస్తూ మెడికల్ బోర్డు జాప్యం లేకుండా యధావిధిగా కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## రేగులగూడెం పంచాయతీలో పరిశుభ్రత ఉత్సవం

**-బూడిదిపల్లిలో సర్పంచ్ ఆధ్వర్యంలో శుభ్రతా కార్యక్రమం**

కాటారం, మార్చి 9, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 99వ ప్రణాళిక సందర్భంగా సోమవారం రేగులగూడెం గ్రామ పంచాయతీలోని బూడిదపల్లి గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ పాగె ఆమని-సురేష్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి పర్యవేక్షణలో పారిశుద్ధ్య కార్మికులు, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిసెనంట్, ప్రజలందరూ కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన రోడ్డు, దట్టాలు, పబ్లిక్ ప్లేసులు, డ్రైనేజీలు తొలగించి పరిశుభ్రత చేశారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలలో పర్యావరణ శుభ్రతపై అవగాహన పెరిగిందని సర్పంచ్ పాగే ఆమని-సురేష్ తెలిపారు.

## వివాహ వార్షికోత్సవం వేల విద్యార్థులకు అండ

**-పది విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ..**

**-పదవ తరగతి టాపర్లకు నగదు బహుమతులు...**

**-నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు వీరమనేని సంపత్ రావు ప్రకటన**

మల్హర్‌రావు, మార్చి 9, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు తాడిచర్ల గ్రామ 5వ వార్డు సభ్యులు తిర్రి అశోక్-సంధ్య తమ వివాహ వార్షికోత్స వాన్ని పురస్కరించుకొని పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు వీరమనేని సంపత్ రావు మాట్లాడుతూ..మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.2,500 నగదు బహుమతి, తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాల టాపర్‌గా నలిచిన విద్యార్థికి రూ.2,000/- నగదు బహుమతిని అందజేయడం జరుగుతుందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర్ల తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు ఇందారపు శ్యామల-శ్యామ్, రావుల ఆంజనేయులు, బుర్ర సుధాకర్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన

**-రూ.10 లక్షల సిఎస్ఆర్ నిధుల ద్వారా నిర్మాణం**

**-మంత్రి శ్రీధర్‌బాబు చొరవపై హర్షం వ్యక్తం చేసిన ప్రజలు**

మల్హర్‌రావు, మార్చి 9, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్ల మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో విద్యుత్ సబ్ స్టేషన్ పక్కన గల ప్రభుత్వ స్థలంలో సిఎస్ఆర్ నిధుల నుండి రూ.10లక్షల వ్యయంతో నూతన బస్‌స్టేషన్ నిర్మాణం కోసం సోమవారం సర్పంచ్ బండి స్వామి ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్టాండ్ నిర్మాణం కోసం నిధులు కేటాయించిన మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, వార్డు సభ్యులు తిర్రి అశోక్ గౌడ్, ఇందారపు సారయ్య, మాజీ ఎంపీటీసీ తిర్రి సమ్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ దానపునేని అశోక్ రావు, కాంగ్రెస్ నాయకులు అర్ని ఉదయ్, కుంట సదానందం, ఆకుల రాకేష్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో ముందంజలో ఉండాలి

**-సర్పంచ్ నీలారాణిని అభినందించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ**

మహాదేవపూర్, మార్చి 9, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని ఎడపల్లి గ్రామ సర్పంచ్ మోతే నీలారాణి-సాంభయ్య హైదరాబాద్‌లో పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సర్పంచ్ ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎడపల్లి సర్పంచ్‌గా ఘన విజయం సాధించినందుకు గాను, మందకృష్ణ మాదిగ నీలారాణి-సాంభయ్యని ప్రత్యేకంగా అభినందించారు. ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి ఆశీస్సులు అందజేశారు. ఈసందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ..'ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, గ్రామ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేయాలన్నారు. ప్రజా సేవలో నిరంతరం శ్రమిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలి' అని ఆకాంక్షించారు.

## అధ్యాపకులకు నిరంతర అభ్యాసం అవసరం

**- కేయూ వీసీ ప్రొ. ప్రతాపరెడ్డి**

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 9 ప్రభాతవార్త :



ఆధునిక సాంకేతిక పరిణామాలతో ప్రపంచం వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యా రంగం కూడా విస్తృత మార్పులను అనుభవిస్తున్నదని, అలాంటి పరిస్థితుల్లో అధ్యాపకులు తమ బోధనా, పరిశోధనా విధానాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవడం అవసరమని కేయూ ఉపకులపతి ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి తెలిపారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు వంటి ఆధునిక సాంకేతిక పరిణామాలను అవగాహన చేసుకొని ప్రపంచస్థాయి పోటీలో నిలవాలంటే ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకునే దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు.సోమవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "బోధనా విధానాలు, ప్రయోగశాల నిర్వహణలో గ్రీన్ సస్టైనబుల్ కెమిస్ట్రీ ఆవిష్కరణలు" అనే అంశంపై నిర్వహిస్తున్న ఐదురోజుల ఉపాధ్యాయ అభివృద్ధి కార్యక్రమం ప్రారంభ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలో అమలవుతున్న జాతీయ విద్యా విధానం-2020 లక్ష్యాలను సాధించాలంటే అధ్యాపకులు తమ బోధనలో నూతనతను తీసుకురావాల్సిన అవసరం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ ఆఫ్ సైన్స్ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ సత్యనారాయణ కీలక ఉపన్యాసం చేశారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్ అధ్యక్షులు డాక్టర్ మోహన్ రావు, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ సంజీవరెడ్డి, ట్రెజరర్ ప్రొఫెసర్ ఎస్.ఎం.రెడ్డి, సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్, సదస్సు డైరెక్టర్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడారు.కార్యక్రమంలో ప్రొఫెసర్ హనుమంతు, ప్రొఫెసర్ వాసుదేవ రెడ్డి, రసాయన శాస్త్ర విభాగం పూర్వాచార్యులు శ్రీహరి, జగన్నాథ స్వామి, ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన డిగ్రీ, పీజీ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళ విద్యతోనే సాధికారత సాధ్యం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 9 ప్రభాతవార్త :

"మహిళ విద్యతోనే నిజమైన సాధికారత సాధ్యమవుతుందని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ గోల్డెన్ జూబ్లీ సంబరాల సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం విశ్వవిద్యాలయ సెనేట్ హాల్‌లో సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు, ప్రారంభ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ ఛాన్సలర్ విద్యార్థులు, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళా సాధికారతలో పురుషులది బాధ్యతాయుతమైన పాత్ర అని ఆయన పేర్కొన్నారు. కుటుంబ స్థాయి నుంచే మహిళా-పురుష సమానత్వం ప్రారంభం కావాలని, సమాజంలో మార్పులు వచ్చినప్పుడే సమస్యలు తగ్గుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానవక్తగా పాల్గొన్న హైదరాబాద్ యూనివర్సిటీ సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య కే. సునీత రాణి మాట్లాడుతూ మహిళా హక్కులను మానవహక్కులుగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, పాలక మండలి సభ్యులు ఆచార్య బి. సురేష్‌లాల్, డా. బి.రమ, డా. బి.సుకుమారి, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, ఆచార్య సి.జే. శ్రీలత, ఆచార్య పి. వరలక్ష్మి, ఆచార్య ఆర్.మల్లికార్జున రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఏరియా లో ఘనంగా 26వ క్రీడా వార్శికోత్సవ వేడుకలు

భూపాలపల్లి, మార్చి 09, ప్రభాతవార్త

భూపాలపల్లి ఏరియాలో 26వ క్రీడా వార్షికోత్సవ వేడుకలు వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ భూపాలపల్లి అసోషియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కృష్ణ కాలనీలోని సింగరేణి స్టేడియంలో సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి క్రీడా వార్షికోత్సవాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం మరియు ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సేవా అధ్యక్షురాలు సునీత రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మన జీవితంలో కీలకమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. మహిళా ఉద్యోగులు కూడా సమానంగా క్రీడా కార్యక్రమాలలో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆమె ప్రోత్సహించారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, జట్టు భావన పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు.ఈ సందర్భంగా కోల్ ఇండియా స్థాయిలో వివిధ క్రీడా పోటీలలో బహుమతులు సాధించిన ఎందుకు బావ క్రీడాకారులను జనరల్ మేనేజర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా భూపాలపల్లి ఏరియాలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో విజయం సాధించిన గనులు మరియు విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు, మహిళా ఉద్యోగులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ మాటూరీ రవీందర్ , డీజీఎం క్వాలిటీ కృష్ణ ప్రసాద్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురళీమోహన్, చీఫ్ కోఆర్డినేటర్ పర్సనల్ ఆఫీసర్ పి శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్శ శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పాక దేవయ్య , జనరల్ క్యాప్టెన్ , బి.మధు కర్ రెడ్డి, క్రీడాకారులు, క్రీడాభిమానులు మరియు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కి బీఆర్ఎస్ బృందం వినతి పత్రాం అందజేత

**కాజిపేట్ మార్చి09(ప్రభాత వార్త)**

కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కావాలని 40 ఏళ్ల నుంచి డిమాండ్ ఉంది.కేంద్రం ఇటీవల ఒక ప్రకటనచేసింది.పదేళ్ల క్రితం వ్యాగన్ ఫ్యాక్టరీ కోసం ప్రకటన చేసింది కేంద్రం. స్థానిక నాయకులు ఒప్పించి ఇక్కడరైతులతో మాట్లాడారు. చాలా మంది తక్కువ ధరతో భూమి ఇవ్వడానికిఒప్పుకున్నారు.రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కాకుండా మాన్యుఫాక్చరింగ్ యూనిట్ కు కేంద్రం ఒప్పుకుంది.ప్రైవేట్ వాళ్ళు పనులు చేస్తున్నట్టు జీఎం తెలిపారు.కాజీపేట రైల్వే డివిజన్ కావాలని కోరారు.అది రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంటుంది. అని చెప్పారు.రైల్వే బోర్డు కు ఈ డిమాండ్ వివరిస్తామని చెప్పారు.భూ నిర్వాసితులకు తగిన హామీ కోసం కృషి చేస్తామని చెప్పారు.మాజీ ఎమ్మెల్యే ఆరూరి.రమేష్, బాబు,కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అయోధ్య పురం లో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.మాజీ ఎంపీ.వినోద్ కుమార్ విద్యార్థి దశ నుంచి పోరాటం చేశారు అందుకే ఇప్పుడు పనులు



జరుగుతున్నాయి.భూ సేకరణ గతంలో ఇబ్బందులు అయ్యాయి.నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు రైతులతో మాట్లాడి భూములు ఇచ్చాను.లాతూర్ లో ఎలాగైతే స్థానికులకు ఉద్యోగాలు ఇచ్చారో ఇప్పుడు ఇక్కడ కాజీపేట లో కూడా భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్నిఅందజేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్ సంకు నర్సింగ రావు,నాయకులు నార్లగిరి రమేష్, దువ్వ కనకరాజు, కొంద్ర శంకర్, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే,కేఆర్.నాగరాజు

**కాజిపేట్ మార్చి09(ప్రభాత వార్త)**

వర్ధనపేట నియోజకవర్గం లోని 45 డివిజన్కడిపికొండ,రాంపేట్,తరలపెల్లికుమ్మరిగూడెం గ్రామాలలో 2.47 కోట్ల తో సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ లు శ శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట నియోజక వర్గ శాసన సభ్యులు విశ్రాంతిఐపీఎస్,కేఆర్.నాగరాజు పాల్గొని ప్రారంభించారు, ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు, కర్ర.హరీష్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు సట్ల సాధనందం గౌడ్,మాజి పాక్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,నర్మెట,వెంకటరమణ,డివిజన్ మహిళా అధ్యక్షులు నర్మెట కృష్ణవేణి,మాజి సర్పంచ్ యాదవ్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు



కట్కూరి.రమేష్, దాడబోయిన రాజుయాదవ్,ఎండి.బషీర్, మాతంగి రవి,డివిజన్ నాయకులు సాంబయ్య, నక్కల యాదగిరి, రాజా మల్ల రెడ్డి, వేణు గౌడ్,ఐ వై సి మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దాసరి కార్తీక్, కృష్ణ, బస్కె ప్రణయ్ తదితరులు, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## సౌత్ సెంట్రల్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్,అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**కాజిపేట్ మార్చి09(ప్రభాత వార్త)**

సౌత్ సెంట్రల్ రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ కాజీపేట్ బ్రాంచ్ వారిచే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బ్రాంచ్ ప్రెసిడెంట్ పి.సాంబమూర్తి అధ్యక్షతన బ్రాంచ్ ఆఫీస్ లోనిర్వహించారు.వ్యాఖ్యాతగా బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి యం.కృష్ణమూర్తి,వ్యవహరించారు.ఈ సభకు ముఖ్య అతిథిగా,నెల్లుట్ల.రమాదేవి ప్రముఖ రచయిత్రి, కార్టునిస్టు, కాళోజీ నారాయణరావు అవార్డు గ్రహీత పాల్గొని మహిళలు గురించి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎలా వచ్చింది ఎందుకు వచ్చింది క్షుణ్ణంగావివరించారు.మహిళల పోరాటాల ఫలితంగా వచ్చిందని తెలిపారు.మహిళలు ఇంటికి పరిమితం కాకుండా ఇలాంటి సమావేశాల్లో పాల్గొనలని, ఆడవారిపైజరుగుతున్న అఘాయిత్యాలపై పోరాడి,ఖండించాలని,నిలదీయాలని పిలుపునిచ్చారు.అలాగే మనకెందుకులే అని అనుకోకుండా ఎదిరించి ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలని



సూచించారు.అలాగే మరో అతిధి టి.వాణిశ్రీ అడ్వకేట్ పాల్గొనిమాట్లాడారు.అలాగే 15 మంది మహిళా పెన్షనర్స్ లనుసన్మానించారు.ఈ కార్యక్రమంలో పి.సాంబవ మూర్తి,యం.కృష్ణవ మూర్తి,కె.అయిలయ్య, డి.సురెంద్రనాథ్, యం.సంజీవయ్య,ఎస్.వీరపాండ్య, జె.మల్లేష్,మల్లికార్జున రావు, వెంకటనారాయణ,కుమారస్వామి,హాసన్ఫాష,డి. వెంకట్,జి .ఎస్.ఆనందం,గోపాల్ రావు,కె వి.రావు,బి.వెం కటేశ్వర్లు,ఎ స్.రాములు, జి.ఉపెందర్ రావు పాల్గొన్నారు.

## కల్వర్టు మిగిలింది. .. నాలా మాయమైంది

**!.. వన్ + టుకే అనుమతి... 1+ 5 కు నిర్మాణాలు**

**.. దండుకుంటున్న పురపాలకం!**

**( పరకాల ప్రభాతవార్త )**

పరకాల పురపాలక సంఘం అక్రమాలకు నిలయంగా మారింది. ఇక్కడ అనుమతి పొందేది ఒక విధంగా నిర్మాణాలు మాత్రం మరో విధంగా జరుగుతుంటాయి ఇక్కడ వన్ ప్లస్ టు మాత్రమే అనుమతి ఉంది. యజమానులు ఏకంగా వన్ ప్లస్ ఫ్యాయ్ భవనాలు చేసేస్తున్నారు. ఎవరో ఒకరు ప్రతిపక్ష నాయకుడు ఆరోపిస్తే, తూతూ మంత్రంగా నోటీసు జారీ చేసి చేతులు తడి చేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పురపాలక సంఘంలో దామెర చెరువు ఉంది. ఒకప్పుడు దాని కింది ఆయకట్టు భూములు సేద్యపు భూములు. వరితో పాటు తోటలు వేసి రైతులు పంటలు పండించేవారు. ఆ పంట భూములు సాగునీరు అందించడానికి దామెర చెరువుకు అయిదు తూములు ఉండే వాటి ద్వారా పంట భూములకు సాగునీరు చేరేది. కాలక్రమేణ పరకాల జనాభా పెరిగిపోయింది. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై వేర్వేరు కాపురాలు నెలకొల్పుకున్నారు. అద్దెలకు ఇండ్లలో ఉండే సొంత జాగా ఖరీదు కొని ఇళ్ళు కట్టుకోవాలని దామెర చెరువు ఆయకట్టు భూములపై కన్నేశారు. ఒక్కొక్కటిగా అక్కడ కాలనీలే వెలిశాయి. అంతకుముందు అక్కడ ఆర్టీసీ పరకాలలో డిపో ఏర్పాటు చేయాలని భూమి ఖరీదు చేసింది. దీంతో ఆ పంట భూములు ఇంటి స్థలాలుగా మారిపోయాయి. కాలనీలు విలసిల్లుతున్నాయి. ఇ క్రమంలో శ్రీనివాస కాలనీ, మమతా నగర్, మాదారం కాలనీ (ఇది ప్రభుత్వం కట్టి లబ్ధిదారులకు అందజేసింది)లు ఏర్పాటు అయ్యాయి. తూము నాలాలు మాయం?!దామెర చెరువు తూముల నాలాలు చెంత ఉన్న భూములు యజమానులు ఆ నాలాలను పునాదులుగా చేసుకుని దర్జాగా కబ్జా చేసి భవంతులు నిర్మించుకున్నారు. గతంలోనే నాలుగు తూముల నాలాలు అక్రమ నిర్మాణాలకు పునాదులు అయినాయని ఆ ప్రాంత వాసులు అంటున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కబ్జాలు, అక్రమణాలు ఎన్నో జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. అదే హయాంలో మత్తడి నాలా మీద నిర్మాణం జరగగా అది వివాదాస్పదంగా మారింది. అలాగే దామెర చెరువు అయిదవ తూము నాలా మీద ఏకంగా రెండస్తుల భవంతి నిర్మాణం జరిగింది. అదే ప్రాంతంలో నాలాకు సంబంధించిన కల్వర్టు నిర్మాణం సాక్షి గా ఉన్నా పురపాలకులు తీసుకున్న చర్యలు శూన్యం. ఇదేదో సందుల్లోనో కాదు. పరకాల హుజురాబాద్ రహదారిలో జరిగిన ఉదంతం. మరికొన్ని చోట్ల డ్రైనేజీలను సైతం పూడ్చివేసి దర్జాగా ఆక్రమించి నిర్మాణం చేసుకున్న పురపాలకులు గానీ, రెవెన్యూ శాఖ ఏ ఒక్కరి మీద చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ప్రజలు, ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**పరకాల మార్చి 9 (ప్రభాతవార్త**



)పరకాల మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బొంపల్లి విజేందర్ రావు కుమారుడు బొంపల్లి ప్రశాంత్ రావు మృతిచెందిన విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపారు.అనంతరం మండలంలోని పోచారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు దార రామచంద్రయ్య ఇటీవల మృతిచెందగా అయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామచంద్రయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మరణానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పది టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతుల పంపిణి

**పరకాల మార్చి 9 (ప్రభాతవార్త )**



పరకాల పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్ఎఫ్ఐ నిర్వహించిన పదవ తరగతి టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతుల పంపిణి కార్యక్రమం పరకాల మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.మొదటి బహుమతి డి సిరివెన్నెల, రెండవ బహుమతి ఎస్ ఆర్ పాఠశాల ఉతమ్ శెట్టి ప్రభుత్వ పాఠశాల నుండి మొదటి బహుమతి ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థి పి అక్షయ, పరకాల ఎస్ఐ పవన్ కుమార్, ఎస్వీ కళాశాల చైర్మన్ సిరికొండ శ్రీనివాస్ చారి లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకుని రావాలన్నారు.విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.మార్చి పద్నాలుగు నుండి జరిగే పదవ తరగతి ఫైనల్ ఎగ్జామ్ లో ఎలాంటి భయం లేకుండా పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్,పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్, జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్,ప్రభుత్వ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు కల్పనా, పద్మ,ధనలక్ష్మి మ్ర విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు పంపిణీ

**ధర్మసాగర్/ వేలేరు మార్చి 9 (ప్రభాతవార్త**

):ధర్మసాగర్ మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై వ్యవసాయ పనిముట్ల పంపిణీ సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఉపముఖ్యమంత్రి ఎమ్మెల్యే కడియం శ్రీహరి విచ్చేసి వేలేరు మండలానికి సంబంధించిన 12 మంది లబ్ధిదారులకు 50 శాతం సబ్సిడీపై రోటవేటర్,బేయిలర్స్ వంటి వ్యవసాయ పనిముట్లను లబ్ధిదారులకు పంపిణీ చేసి లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు,వేలేరు మండలం నుండి బిల్లా యాదగిరి వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సర్పంచ్ వేలేరు మేజర్ గ్రామపంచాయతీ , సమ్మయ్య సర్పంచ్ లోక్యతండ గ వివిధ గ్రామాల సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

## ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలు మార్చే అతిపెద్ద ప్రాజెక్ట్ యు జి డి

**మార్చి 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలు మార్చే అతి పెద్ద ప్రాజెక్టు యు జి డి అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. స్థానిక హనుమకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ రూ.5257 కోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి పరిపాలన అనుమతి లభించిందని అన్నారు. రెండేళ్లలోనే భారీ అభివృద్ధి పనులు పూర్తి చేశాం, ప్రతిపక్ష నేతలు అభివృద్ధి పై చర్చకు రావాలని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. జిల్లా ప్రజల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయని అన్నారు. ఇది ఒక్కరి కృషి కాదు, ప్రజల ఆశీస్సులు మరియు ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి ఫలితమని తెలిపారు. గతంలో ఎంతోమంది నాయకులు రాజకీయ స్వలాభాల కోసం మాత్రమే పనిచేశారని, కానీ అభివృద్ధి విషయంలో మాత్రం ప్రజలను నిరాశపరిచారని విమర్శించారు. వరంగల్ నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేస్తామని గత పాలకులు ఎన్నోసార్లు చెప్పినా ఆచరణలోకి తీసుకురాలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందని చెప్పారు. వరంగల్ త్రినగరికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, మామునూరు విమానాశ్రయం ఏర్పాటు, నగర మాస్టర్ ప్లాన్ అమలు వంటి కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.5257.20 కోట్ల నిధులను కేటాయిస్తూ జీఓ నెంబర్ 322 ద్వారా పరిపాలన పరమైన అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ ఇప్పటికే సిద్ధమైందని, క్షేత్ర స్థాయిలో ప్రముఖ సంస్థ ద్వారా పూర్తి ప్రణాళికతో తయారు చేయించినట్లు వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇది అతిపెద్ద మోలిక సదుపాయాల ప్రాజెక్ట్ అవుతుందని ఎమ్మెల్యే



పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం రెండేళ్లలోనే అనేక కీలక అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. మామునూరు విమానాశ్రయ ఏర్పాటుకు వేగంగా భూసేకరణ చేపట్టి రూ.309 కోట్లకు పైగా నిధులు కేటాయించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో ప్రతిపక్ష పార్టీలు అనవసర విమర్శలు చేస్తున్నాయని మండిపడ్డారు. "ఊర్లో పెళ్లికి కుక్కల అరుపులు అన్నట్లు" వారి వ్యాఖ్యలు ప్రజల్లో ప్రాధాన్యం పొందవని అన్నారు. త ప్రభుత్వాలు జీఓలను పాంప్లెట్‌ల మాదిరిగా జారీ చేశాయని, కానీ తమ ప్రభుత్వం జారీ చేసిన ప్రతి జీఓ అమలు అయ్యేలా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని పేర్కొన్నారు. జిల్లా ప్రజల ఆశీస్సులతో కేవలం రెండేళ్లలోనే ఇంత అభివృద్ధి సాధ్యమైందని పేర్కొంటూ రాష్ట్ర ముఖ్యమంత్రికి మరియు మంత్రులకు జిల్లా ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులు అందరూ హనుమకొండ జిల్లా కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ ప్రెస్ మీట్ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, డిసిసి అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాం రెడ్డి పాల్గొన్నారు.

## ఎన్‌బీడబ్ల్యూ కేసులో ముగ్గురికి రిమాండ్

**శాయంపేట, మార్చి 9 (ప్రభాతవార్త):**

నాన్‌బెయిలబుల్ వారెంట్ కేసులో ముగ్గురు వ్యక్తులకు 14 రోజుల రిమాండ్ విధించినట్లు శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు. 2021లో నమోదైన దొంగతనం కేసులో కోర్టు వాయిదాలకు హాజరుకాకపోవడంతో వారిపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ అయినట్లు పేర్కొన్నారు. తహరాపూర్ గ్రామానికి చెందిన కుతాటి సైదులు, నిమ్మల సంతోష్, వసంతాపూర్ గ్రామానికి చెందిన మేకల హరికృష్ణలను సోమవారం నాన్‌బెయిలబుల్ వారెంట్‌ను అమలు చేసి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం వారిని పరకాల ప్రిన్సిపల్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ సాయి శరత్ ఎదుట హాజరుపరచగా, న్యాయమూర్తి ముగ్గురిని పరకాల సబ్ జైలుకు 14 రోజుల రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై ఒక ప్రకటనలో వెల్లడించారు.

## గట్టు రాజ్ నారాయణ కుటుంబానికి ప్రమాద బీమా చెక్కు అందించిన ఇనగాల



**మార్చి 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: హనుమకొండలోని గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఖాతాదారులైన గట్టు రాజ్ నారాయణ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. ఈ నేపథ్యంలో, బ్యాంక్ అందించే ప్రమాద బీమా పథకం కింద మంజూరైన బీమా చెక్కును సోమవారం హనుమకొండ డీసీసీ అధ్యక్షులు మరియు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నివాసంలో రాజ్ నారాయణ భార్య (నామిని) గట్టు సృజన కి బీమా చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మేనేజర్ ఎం. సందీప్ కుమార్ మరియు ఆఫీసర్ ప్రశాంత్ పాల్గొన్నారు. ఆపద సమయంలో ఖాతాదారుల కుటుంబాలను ఆదుకోవడంలో బ్యాంక్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచిన బ్యాంక్ యాజమాన్యాన్ని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అభినందించారు.

## ఆధునిక నైపుణ్యాలను యువత పెంపొందించుకోవాలి

**మార్చి 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**





:యువత ఆధునిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం ములుగు రోడ్డు లోని ప్రభుత్వ ఐటిఐ లో అధునాతన కోర్సులలో ఉచిత శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు. మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతలో ఆధునిక నైపుణ్యాలు పెంపొందించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించే ఉద్దేశంతో ఐటిఐ లలో ఆరు అధునాతన కోర్సుల ఉచిత శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ యువతి యువకులకు ఆధునిక నైపుణ్యాలను పెంపొందించి మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యం అని పేర్కొన్నారు. డిగ్రీలు ఉంటే సరిపోదని ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు ఉంటేనే ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలబడగలరని అన్నారు. ఐటిఐ లలో నూతనంగా తీసుకువచ్చిన అధునాతన కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సందర్భాన్ని పురస్కరించుకొని వరంగల్ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఎం. చందర్ మాట్లాడుతూ అధునాతన కోర్సులలో ఉచిత శిక్షణ కోసం ఆసక్తి కలిగిన అభ్యర్థులు ములుగు రోడ్ లో ఉన్న ప్రభుత్వ ఐటిఐ వరంగల్ కార్యాలయంలో నేరుగా సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఐటిఐ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, హనుమకొండ ఐటిఐ ప్రిన్సిపల్ సక్రు, ఆయా కార్యాలయాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అవగాహన సదస్సులను జయప్రదం చేయాలి

**రాయపర్తి ప్రభాతవార్త 09**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలనప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ రూపకల్పన లో భాగంగా పోలీస్ శాఖ అవగాహన సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. గ్రామీణ ప్రాంతాల యువతకు గంజాయి, మద్యపానం, ధూమపానం, జూదం వంటి దుర్ వ్యసనాల వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే అనర్ధాలపై సదస్సుల్లో వివరించనున్నాం. గౌరవ తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కిషన్ నాయక్, ఏవో వీరభద్రం, ఎంఈఓ శ్రీనివాస్, మండల డాక్టర్ అరుణ్ చంద్ర, అన్ని ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు !! నార్కోటిక్ లీగల్ బృందం ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పిస్తారు. రేపు ఉదయం 8 గంటలకు రాయపర్తి 10 గంటలకు మైలారం 11:30 కు కొండూరు మధ్యాహ్నం మూడు గంటలకు కొత్తూరులలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నాం. ఈ సమావేశాలకు మండలంలోని ప్రజలందరూ, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు హాజరై జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నారు.

## కోతులు-కుక్కల బెడదకు నివారణ చర్యలు



ఎంపీడీవోధర్మసాగర్, మార్చి 9 (ప్రభాతవార్త): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని పలు గ్రామాలలో కోతులు, వీధి కుక్కల బెడదతో ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారు. రోడ్లపై కుక్కలు గుంపులుగా తిరుగుతూ కొందరిని కరుస్తు ండగా, కోతులు ఇళ్లపైకి ఎక్కి ఇబ్బందులు కలిగిస్తున్నాయి. మండల వైద్యాధికారుల సమా చారం ప్రకారం డిసెంబర్ 2025లో 72 కుక్క కరిచిన కేసులు, 9 కోతి కరిచిన కేసులు, జనవరి 2026లో 63 కుక్క కరిచిన కేసులు, 14 కోతి కరిచిన కేసులు, ఫిబ్రవరిలో 67 కుక్క కరిచిన కేసులు, 20 కోతి కరిచిన కేసులు నమోదయ్యాయి. ఈ విషయంపై ఎంపీడీవో అనిల్ కుమార్ ను ప్రభాతవార్త వివరణ కోరగా ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పశు వైద్యాధికారులతో కలిసి కుక్కలకు సంతాన నిరోధక టీకాలు, రేబిస్ నివారణ టీకాలు వేయించి కోతులు, కుక్కల బెడద తగ్గించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు.

## మహిళా పోలీసులకు ఘన సన్మానం



**శాయంపేట, మార్చి 9, (ప్రభాతవార్త)**

:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శాయంపేట పోలీస్ స్టేషన్లో సోమవారం ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ పి. రంజిత్ రావు హాజరై మహిళా పోలీసులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ రంజిత్ రావు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. పోలీస్ శాఖలో మహిళా సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణ మోహన్, మహిళా పోలీస్ లులీన, హోంగార్డ్ చందు ఉన్నారు.

## ఎర్రబెల్లి స్వర్ణను సన్మానించిన హనుమకొండ, వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకులు

**మార్చి 09, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ చైర్మన్ గా ఎర్రబెల్లి స్వర్ణ నియామకమైన సందర్భంగా సోమవారం ఎర్రబెల్లి స్వర్ణను వారి స్వగృహంలో హనుమకొండ మరియు వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు బంక సరళ, కే. పార్వతమ్మ ఆధ్వర్యంలో నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధి లింగేశ్వర ఆలయం నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి

**ఆత్మకూరు: ప్రభాతవార్త మార్చి 9**

ఆత్మకూరు మండలం నీరుకుల్ల గ్రామ శివారులోని చెరువు పరిసర ప్రాంతాలలో నెలకొన్న శ్రీ సిద్ధి లింగేశ్వర ఆలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ వెన్నపురెడ్డి రాజిరెడ్డి వైస్ చైర్మన్ తాటిపర్తి మోహన్ రావు, మాజీ ఎంపీటీసీ మానగాని శంకర్ లు కోరారు. సోమవారం ఆలయ పనులను చేయిస్తున్న సందర్భంగా కాకతీయులకు పూర్వము నీరుకుల్లా గ్రామ శివారులో 100 దేవాలయాలు ఉండేవని అక్కడ సిద్ధులు తపస్సులు చేసేవారని తరతరాల నుంచి తెలిసిందని అన్నారు ఈ నేపథ్యంలో సిద్ధులు తపస్సు చేసిన ఆనవాలు తో ఇక్కడ లభ్యం అయిందని అన్నారు. శ్రీ సిద్ధలింగేశ్వరుడు మహాశివరాత్రి రోజున బయటికి కనపడడంతో తీయడం జరిగిందని తెలిపారు గ్రామస్తులందరూ ఏకమై శ్రీ సిద్ధలింగేశ్వర ఆలయ నిర్మాణానికి పూనుకున్నారని వివరించారు ఈ సందర్భంగా కడారి నవనీత్ రావు రఘునాధరావు లు భూమి కొనుగోలుకు విరాళాలు ఇచ్చారని చెప్పారు అలాగే



తాటిపర్తి కిషన్ రావు విరాళం ఇవ్వడంతో దేవాలయ నిర్మాణం ప్రారంభించడం జరిగిందని చెప్పారు భూమి పూజ అనంతరం దేవాలయ నిర్మాణాన్ని కొనసాగిస్తున్నామని వారు వివరించారు బొంపల్లి పుల్లారావు రూ. లక్ష 1116 లు విరాళం అందించారని దేవాలయ నిర్మాణము చురుకుగా పనులు సాగుతున్నాయని వారు వివరించారు శ్రీ సిద్ధి లింగేశ్వర ఆలయ లో దేవ దేవుని కోరిన కోరికలు నెరవేరిన భక్తులు విరాళాలు అందిస్తున్నారని వారు వివరించారుదేవాలయ నిర్మాణానికి విరాళాలు అందించి భాగస్వాములు కావాలని వారు కోరారు

## అనుమతులు లేని వాటర్ ప్లాంట్లు

**ఆత్మకూరు ప్రభాతవార్త, మార్చి9**

ఆత్మకూరు మండల కేంద్రం తో పాటు గ్రామాలలో ప్రజలు శుద్ధపరిచిన మినరల్ వాటర్ తాగడం అలవాటు చేసుకున్నారు. ఇదే అదును గా చేసుకొని ఏలాంటి అనుమతులు లేకుండా గ్రామాల్లో వాటర్ ప్లాంట్ లు పుట్టగొడుగుల్లా పుట్టుకస్తున్నాయి. మండలంలో వాటర్ ప్లాంట్ల నిర్వహణపై ప్రజల్లో తీవ్ర ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మినరల్ వాటర్ పేరుతో సరఫరా చేస్తున్న నీటి నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని ప్లాంట్లలో సరైన శుభ్రత పాటించకపోవడం, ఫిల్టర్లను సమయానికి మార్చకపోవడం నిర్లక్ష ్యమ్లు చేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. నీటి సాంద్రత ను పరీక్ష చేసే టీడీఎస్ పరికరం కూడా వాడడం లేదని పలువురు ఆరోపించారు. నీటి నీ నిత్యం పరీక్షి ంచాలని ఉన్న చేయడం లేదని ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ప్లాంట్లను నిర్వహిస్తున్న కొంతమంది నిర్వాహకులకు కనీస అవగాహన కూడా లేకుండా



పనిచేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దీంతో ప్రజల ఆరోగ్యాలు ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కరువైందని ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి వాటర్ ప్లాంట్లపై తనిఖీలు నిర్వహించి, నిబంధనలు పాటించని ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని ప్రజలు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ముగ్గురు వ్యక్తులకు జైలు శిక్ష

**శికాజిపేట్ మార్చి09(ప్రభాత వార్త)**

వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీస్ ఆదేశాల మేరకు, రాయల ప్రభాకర్ రావు అడిషనల్ డీసీపీ(ట్రాఫిక్ లా అండ్ ఆర్డర్) సూచనల మేరకుటి, సత్యనారాయణ ఏసీపీ వరంగల్ ట్రాఫిక్ పర్యవేక్షణలో కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిఐ, పి. వెంకన్న పరిధిలో 20 మంది డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వ్యక్తులు పట్టుపడగా అందులో ముగ్గురు వ్యక్తులు మొతాదు కు మించి మద్యం సేవించిగా వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుగా, ముగ్గురు, షేక్, అలహాన్ జూనైద్, దొడ్డ, అరుణ్ రెడ్డి, శివరాత్రి, అశోక్ వ్యక్తుల కు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధించిన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్, ఎస్. ఫాతిమా చిన్నప్ప రెండు రోజుల జైలు శిక్ష విధించగా వారిని హుజురాబాద్ సబ్ జైలుకు పంపనైనది.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**ఐనవోలు, ((ప్రభాత వార్త)**




మహిళలు ఆర్థికంగా నిల దొక్కుకుంటూ అన్ని రంగాల్లో రాణించాలని ఒంటిమామిడి పల్లి గ్రామ సర్పంచ్ ఆడెపు స్రవంతి దయాకర్ అన్నారు. ఒంటిమామిడిపల్లి గ్రామపం చాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినో త్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళలు సమా జంలో ముఖ్యపాత్ర పోషిస్తు న్నారని, వారి హక్కుల కోసం ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మజ్జిగ జైపాల్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, హెచ్ ఎం శివకుమార్, ఉపాధ్యాయురాలు, అంగన్వాడి టీచర్లు, సహాయకులు, ఆశ వర్కర్లు, వివో అధ్యక్షులు , వివోఎలు, పంచాయతీ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**కాజిపేట్ మార్చి09(ప్రభాత వార్త)**

హన్మకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని తరాలపల్లి, కుమారిగూడెం గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రాగా వారికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి, కేఆర్. నాగరాజు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పనిచేసే పార్టీ అని, కొత్త పాత నాయకులు కలిసికట్టుగా పని చేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అభివృద్ధి ప్రజా సేవే లక్ష ్యంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో తరాలపల్లి గ్రామం నుండి దాసరి రాజు, కాట్రేవుల నాగరాజు, కాట్రేవుల రాజు, కాగిత శ్రావణ్ కుమార్, వేల్పుల హరి, దాసరి



నితిన్, నన్నే బోయిన అజయ్, వేల్పుల నరేష్ ఉండగా, కుమారిగూడెం గ్రామం నుండి బోయ బిక్షపతి, మోట్ల కిషన్, నందు, నర్మెట మనవిత, నార్లగిరి పురుషోత్తం, ఆరూరి ప్రతాప్, ఆరూరి బాబు, పైడిపాల హరీష్, ఆరూరి ఐలయ్య (వినయ్ బాబు), దేవర మల్లేష్, విక్రమ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్ర హరీష్ రెడ్డి, నాయకులు కుర్ల మోహన్, ఎండి బషీర్, గుర్రం అమర్నాథ్, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 5వఅలీ పాషా సాహబ్"ఉర్స్ యుఆర్ఎస్ షరీఫ్

**కాజిపేట్ మార్చి09(ప్రభాత వార్త)**



సయ్యద్ మొహియుద్దీన్ అహ్మద్ భక్తియార్ క్వాద్రీ హసీబ్ పాషా ఆధ్వర్యంలో 5వఅలీ పాషా సాహబ్"ఉర్స్ యుఆర్ఎస్ షరీఫ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేఆహ్వానితులు, షేక్ మహిమూద్ పాషా, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాట్లాడుతూ, ఆధ్యాత్మిక వాతావరణంలో, గంధ మహోత్సవం ఖవ్వాలీ వంటి కార్యక్రమాలతో ప్రసిద్ధి చెందిన ఒక వార్షిక పండుగ. ఇది భక్తి సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుంది. అన్నారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## వంశీ రెడ్డి ఫౌండేషన్ కృషి అభినందనీయం

**అదనపు కలెక్టర్, ఎన్. రవి**

**కాజిపేట్ మార్చి09(ప్రభాత వార్త)**

మడికొండ ప్రభుత్వ విద్యకు అండగా ఉంటామని వంశీ రెడ్డి ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషంగా ఉందని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్, ఎన్. రవి అన్నారు. మడికొండలోని తెలంగాణ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన టెన్త్ విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షల కోసం కావాల్సిన 50 వేల రూపాయల విలువగల పరీక్ష కిట్లను అలాగే బాలికల ఆశ్రమ పాఠశాల టెన్త్ విద్యార్థినిలకు జూనియర్ కళాశాల విద్యార్థులకు వార్షిక పరీక్షల్లో మెరిట్ సాధించిన విద్యార్థినుల కోసం టెన్త్ విద్యార్థులకు 30 వేలు, జూనియర్స్ కలశావిద్యార్థినులకు 30 వేరూపాయల నగదు ప్రోత్సాహాన్ని ఫౌండేషన్ డైరెక్టర్ కంచరకుంట్ల మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ రవి చేతుల మీదుగా విద్యాసంస్థ ఇంచార్జి ప్రిన్సిపాల్ జ్యోతి కిఅందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అదనపు




కలెక్టర్ ఎన్ రవి మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యాను తలదన్నుతూ గురుకుల విద్యాలయాలు ఐఐటీ, ఎన్ఐటి, మెడిసిన్ లాంటి ఎన్నో పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ జాతీయ స్థాయిలో తెలంగాణ గురుకులాలను నిలపడం అభినందనీయం అన్నారు. క్యాడ్రెంట్ అనే ఐటీ కంపెనీని తన పుట్టిన గడ్డ కోసం స్థాపించిన సీఈఓ కంచరకుంట్ల వంశీ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. వారి బాల్యం నుంచి వారు ఎదిగిన తీరుఅభినందనీయం అని అదనపు కలెక్టర్ అన్నారు.

## దామేశ్వరాలయంలో చోరీ శఠగోపం అపహరణ

. దామెర మండలం మార్చ్9, ప్రభాత వార్త దామెర మండల కేంద్రంలోని దామేశ్వరాలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. శివాలయం తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించిన దొంగలు సుమారుగా 60వేల రూపాయల విలువైన వెండి వస్తువులు అపహరించుకపోయారు. ఆదివారం రాత్రి గుర్తుతెలియని దొంగలు శివాలయం ప్రధాన ద్వారం తాళం పగులగొట్టి, గర్భలయంలో ఉన్న శఠగోపం, పళ్లెం దొంగిలించారు. సోమవారం ఉదయం ఆలయానికి వచ్చిన పూజారి గుమ్మడివెల్లి సుబ్బయ్య శాస్త్రి లోపల వస్తువులు గమనించి అవి మాయమైనట్టు గుర్తించాడు. ఆలయ పూజారి గుమ్మడవెల్లి సుబ్బయ్య శాస్త్రి ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక అశోక్ సోమవారం ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. క్లూస్ టీంతో ఆధారాలు సేకరించి నిందితులని పట్టుకుంటామని ఎస్సై తెలిపారు.

## తెలుగు సాంస్కృతిక ప్రతీక నాటక రంగం మండల చైర్మన్ సుఖేందర్ రెడ్డి

**మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త**

భావి తరాలకు తెలిసేలా కళలు, సాహిత్యం, జానపదాలను రక్షి ంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నృత్యోత్సవాలను జ్యోతి వెలిగించి ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి తరానికి నాటి కళల, సాంస్కృతిక విషయాలు తెలిసేలా విశధీకారించాలని కోరారు. కళలను పునరుజ్జీవింప చేయాలని కోరారు.